teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 113 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 18 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

### పరీక్ష సమయాలలో మార్పులు చేసినట్లు టీజీపీఎస్సీ ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం చేస్తుంది. వివిధ ప్రభుత్వ శాఖలోని 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి జూన్ 9న ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. జులై మొదటి వారంలో 1:50 నిష్పత్తి ప్రకారం 32 వేల మంది అభ్యర్థులను మెయిన్స్ కు ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో టీజీపిఎస్సీ మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల సమయంలో మార్పులు చేసినట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. ఇది వరకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30వరకు అని వెబ్ నోట్ ఇచ్చామని, దాన్ని తాజాగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5గంటలకు మార్చినట్లు వెల్లడించింది. అక్టోబరు 21 నుంచి అక్టోబర్ 27 వరకు హైదరాబాద్ నగరంలో పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొంది.


# రుణమాఫీ కాని రైతులకు సర్కార్ కీలక ప్రకటన

అన్ని అర్హతలున్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీకి మీకు వర్తించలేదా..? అయితే మీలాంటి వారి కోసమే రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో రైతు రుణమాఫీ ప్రక్రియ పూర్తయ్యింది. ఎన్నికల హామీ మేరకు రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాలను మాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మొత్తం మూడు విడతల్లో ఈ రుణమాఫీ ప్రక్రియను పూర్తిచేసింది తెలంగాణ సర్కార్. ఆగస్ట్ 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున మూడోవిడత రూ.2 లక్షల వరకు రుణాలను కలిగిన రైతులకు కూడా మాఫీ వర్తించింది. అయితే కొందరు రైతులకు అన్ని అర్హతలున్నా రుణమాఫీ జరగలేదు. ఇలా మూడు విడతల్లోనూ రుణమాఫీ జరగని రైతులు చాలామంది వున్నారు. బ్యాంక్ అకౌంట్ వివరాలతో రైతు వ్యక్తిగత వివరాలు సరిపోకపోవడం, రేషన్ కార్డు లేకపోవడం, వ్యవసాయ,బ్యాంక్ అధికారుల సమన్వయ లోపం.. ఇలా అనేక కారణాలతో కొందరు రైతులు రుణమాఫీకి దూరమయ్యారు. ఇప్పటికే మూడు విడతల రుణమాఫీ ప్రక్రియ పూర్తవడంతో ఇక తమకు రుణమాఫీ కాదని ఈ రైతులు ఫిక్స్ అయ్యారు. అయితే ఇలా అన్ని అర్హతలుండి రుణమాఫీ జరక్క ఆందోళనకు గురవుతున్న రైతులకు రేవంత్ సర్కార్ ఊరటనిచ్చే ప్రకటన చేసింది. ఇంతటితో రుణమాఫీ ప్రక్రియ పూర్తికాలేదు.. ఇకపైనా కొనసాగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది.

మాఫీ కాని రైతుల కోసం స్పెషల్ డ్రైవ్ ల ఏర్పాటు

కారణాలు తెలుసుకోండి.. పరిష్కరించుకోండి

జీవో నెం 567కు అనుబంధంగా మరో సర్క్యులర్ జారీ



2



## డాక్టర్‌పై హత్యాచార ఘటనపై స్పందించిన నిర్భయ తల్లి

ఘటనకు బాధ్యత వహిస్తూ సీఎం రాజీనామాకు డిమాండ్

అఘాయిత్యాలను నిలువరించడంలో సీఎం విఫలమైనట్లు విమర్శలు

న్యూ ఢిల్లీ, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): కోల్‌కతాలోని ఆర్జీ కార్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ ఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని దేశంలో నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై నిర్భయ తల్లి ఆశాదేవి స్పందించారు. ఈ సందర్భంగా హత్యాచార ఘటనకు బాధ్యత వహిస్తూ సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారామె. ఆర్జీ కార్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం

మిగతా 2 లో




## దేశ వ్యాప్తంగా వైద్య సేవలు బంద్

### వైద్యురాలి హత్యాచార ఘటనను నిరసిస్తూ బంద్

న్యూ ఢిల్లీ, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటనను నిరసిస్తూ శనివారం దేశ వ్యాప్తంగా వైద్య సేవలు బంద్ అయ్యాయి. అంతేకాకుండా డాక్టర్లు, నర్సులు పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు చేపట్టారు. దీంతో దేశ వ్యాప్తంగా పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఓ వైపు మలేరియా, వైరల్ ఫీవర్లు, డెంగ్యూ విజృంభిస్తోంది. దీంతో ఆస్పత్రులన్నీ రోగులతో నిండిపోతున్నాయి. ఇలాంటి సమయంలో వైద్య సేవలు 24 గంటలు

మిగతా 2 లో

## దసరా నుండి ప్రారంభమవనున్న స్కిల్ యూనివర్సిటీ



.. వివరాలు 2లో

తాత్కాలిక భవనంలో తరగతులు

పరిశీలనలో మూడు భవనాలు 20 కోర్సుల గుర్తింపు

త్వరలో వెబ్ సైట్, లోగో విడుదల చేస్తం

సీఎస్ శాంతి కుమారి

## 19 వేల మెగావాట్ల ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదన



తొలుత నిజామాబాద్, మెదక్, కరీంనగర్, రంగారెడ్డి ఎంపిక

తాజాగా ఆ జిల్లాలు అనువుకాదని తేల్చిన రాష్ట్రం

వాటి స్థానంలో మరో 9 జిల్లాల ప్రతిపాదన



## ప్యూచర్ సిటీగా ముచ్చర్లకు అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు

హైదరాబాద్, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డెవలప్ చేయనున్న ముచ్చర్ల విషంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై సాధ్యాసాధ్యాలు ఎలా ఉంటాయో అన్న అధ్యయనం అప్పుడే ప్రారంభించింది. ఇప్పటికే ఈ ప్రాంతాన్ని ప్యూచర్ సిటీగా ప్రపంచానికి రేవంత్ సర్కారు పరిచయం చేసింది. ప్యూచర్ సిటీగా చెబుతున్న ముచ్చర్ల ప్రాంతానికి అన్ని సౌకర్యాలు కల్పించేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా మెట్రోను కూడా అక్కడి వరకు విస్తరించాలని

మిగతా 2 లో



## విద్యుత్ బిల్లుల చెల్లింపునకు మళ్లీ పాత విధానమే

గతంలో మాదిరిగానే చెల్లింపులకు ప్రభుత్వాలు నిర్ణయం

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): విద్యుత్ బిల్లుల చెల్లింపునకు మళ్లీ పాత విధానమే అమల్లోకి వచ్చింది. తెలుగు రాష్ట్రాల్లోని విద్యుత్ వినియోగదారులకు ఆయా డిస్కంలు శుభవార్త చెప్పాయి. విద్యుత్ బిల్లుల చెల్లింపును గతంలో మాదిరిగానే సులభంగా చేసుకునేందుకు ప్రభుత్వాలు వీలుకల్పిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. బిల్లుల చెల్లింపునకు సంబంధించి టీజీ ఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ తమ నిర్ణయాలను ప్రకటించాయి. ఫోనే, గూగుల్ పే వంటి

మిగతా 2 లో

## దొంగే దొంగ అన్నట్లుగా సీఎం రేవంత్ రెడ్డి శైలి : హరీష్ రావు

### రుణమాఫీపై మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వాఖ్యలు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహార శైలి దొంగే దొంగ అన్నట్లుగా ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ రుణమాఫీకి ఎగనామం పెట్టి మొత్తం రుణమాఫీ చేసినట్లు ఫోజులు కొడుతున్నారని మండిపడ్డారు.

హైదరాబాద్, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): పాక్షికంగా చేసిన తప్పైంది అని క్షమాపణ చెప్పు. నోరు బిగ్గరగా చేసినంత మాత్రాన నిన్ను బీఆర్ఎస్ వదిలి పెట్టదు. కేబినెట్‌లో 31వేల కోట్లు అన్నారు. బడ్జెట్‌లో రూ.26వేల కోట్లు పెట్టారు. తీరా రూ.17933 కోట్లు మాత్రమే ఇచ్చి 22లక్షల మంది రైతులకు మాత్రమే

మిగతా 2 లో

## రుణమాఫీ కానీ రైతుల వివరాలు సేకరనకు బీఆర్ఎస్ నిర్ణయం

### ఆయా వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని యోచన

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): రైతు రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ కీలక నిర్ణయం తీసుకున్నది. గ్రామస్థాయిలో రుణమాఫీ కానీ రైతుల వివరాలు సేకరించాలని ఫిక్స్ అయింది. ఆ సేకరించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి

మిగతా 2 లో

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు మరో అవకాశం

75 శాతం అప్లికేషన్లు అసంపూర్తిగానే

మునిసిపాలిటీలు, కలెక్టరేట్లలో హెల్ప్ డెస్కులు

ఇప్పటి వరకు 60,213 దరఖాస్తులకు ఆమోదం

ఫీజు కింద వచ్చిన ఆదాయం రూ.96.60 కోట్లు

2



## నిరుద్యోగ యువతకు ఎస్సీ కార్పొరేషన్ శుభవార్త

18 నుంచి 35 ఏళ్ల యువతి, యువకులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ

ఆగస్టు 20లోపు దరఖాస్తులకు ఎస్సీ కార్పొరేషన్ ప్రకటన


తెలంగాణ బ్యూరో, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): నిరుద్యోగ యువతకు తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ అదిరిపోయే శుభవార్త చెప్పింది. 18 నుంచి 35 ఏళ్ల లోపు

మిగతా 2 లో



# రుణమాఫీ కాని రైతులకు "సర్కార్" కీలక ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రుణమాఫీ వర్తించే రైతుల కోసం ముఖ్యమంత్రి కార్యాలయం కీలక ప్రకటన చేసింది. రూ. 2 లక్షల లోపు రుణాలుండీ ఇప్పటికీ మాఫీ కాని రైతులు మండల వ్యవసాయ అధికారిని కలిసి అందుకు కారణం తెలుసుకోవాలని కోరింది. తద్వారా త్వరగతిన ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించింది. రూ.2 లక్షల లోపు రుణమున్నప్పటికీ, మాఫీ కాని రైతులెవరైనా ఉంటే ఆ బ్యాంకు బ్రాంచీ ఉన్న మండలం వ్యవసాయ అధికారిని కలిసి ఫిర్యాదు చేయాలి. రుణమాఫీ పోర్టల్ లో రైతు పేరిట ఉన్న రైతు సమాచార పత్రంలో రుణ మాఫీ వర్తించిందా.. లేదంటే వర్తించకపోవడానికి కారణమేమిటో ఉంటుంది. ఉదాహరణకు ఆధార్ లేదని గుర్తిస్తే వెంటనే ఆధార్ కార్డును ఎంఏవోకు అందించాలి. ఆధార్ సరిగ్గా లేకుంటే వెంటనే ఆ రైతు తన సరైన ఆధార్‌తో పాటు, ఓటర్ ఐడీ లేదా, వెహికల్ లైసెన్స్ లేదా రేషన్ కార్డును ఎంఈవోకు అందించాలి. వాటిని పోర్టల్లో అప్ లోడ్ చేసి సరిచేసుకోవటం ద్వారా రుణమాఫీ పొందేందుకు అర్హులవుతారు. ఒకవేళ కుటుంబ నిర్ధారణ జరగలేదనే కారణంతో రుణమాఫీ జరగలేదనే ఫిర్యాదులుంటే.. ఎంఈవో క్షేత్రస్తాయిలో వెరిఫికేషన్ చేస్తారు. రైతుల ఇంటికి వెళ్లి ఆ కుటుంబంలో రైతు ఖాతాలున్న వారి ఆధార్ కార్డులు, రైతు వెల్లడించిన వివరాలను నమోదు చేసుకోని పోర్టల్లో అప్‌లోడ్ చేస్తారు. ఆధార్ లో, బ్యాంకు ఖాతాలో ఉన్న రైతు పేరు సరిపోలకపోతే, రైతులు సరైన పేరున్న అప్ డేటేడ్ ఆధార్ కార్డును సమర్పించాల్సి ఉంటుంది. నెల రోజుల్లో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులన్నింటినీ వ్యవసాయ శాఖ



పరిష్కరిస్తుంది అని సీఎంవో ఒక ప్రకటనలో తెలిపింది.

**తాజాగా మరో సర్క్యులర్ జారీ**

రుణమాఫీ కోసం జూలై 15న జారీచేసిన జీవో నంబర్ 567కు అనుబంధంగా వ్యవసాయ శాఖ తాజాగా మరో సర్క్యులర్ జారీ చేసింది. రుణాలు మాఫీకాని రైతుల కోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్లు ఈ సర్క్యులర్ ద్వారా ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. రాష్ట్రంలోని ప్రతి రైతు దగ్గరనుండి రుణమాఫీకి సంబంధించిన వివరాలను సేకరించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. మండల వ్యవసాయ అధికారులకు ఈ స్పెషల్ డ్రైవ్ బాధ్యతలు అప్పగిస్తూ వ్యవసాయశాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో రైతులనుండి వివరాలు సేకరిస్తారు. అర్హులైన రైతుల సమస్యను పరిష్కరించి రుణమాఫీ జరిగేలా చూస్తారని వ్యవసాయ తెలిపింది. రుణమాఫీకి ఆధార్ కార్డులో తప్పులే కారణమైతే ఆ రైతుల ఇతర గుర్తింపు కార్డులను పరిగణలోకి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇలా ఓటర్ కార్డు, రేషన్ కార్డు లేదంటే డ్రైవింగ్ లైసెన్స్ వంటి గుర్తింపు కార్డులను కూడా అంగీకరించాలని సూచించారు. ఇక రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ నిర్ధారణకు సర్వే చేపట్టనున్నారు. ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలు వేరుగా వుంటే సరిచేసి పోర్టల్ లో నమోదు చేయనున్నారు. రుణం తీసుకున్న మొత్తం, వడ్డీ లెక్కలు సరిపోకపోతే నిర్ధారణ, దిద్దుబాటు చర్యలు చేపట్టనున్నారు. ఇంటింటికి వెళ్లి రైతు కుటుంబాల వివరాలను సేకరించేలా కొత్త మార్గదర్శకాలు జారీ చేసారు. ఆధార్ కార్డు లేకపోవడం, బ్యాంక్ అకౌంట్ సమస్య, భూమికి సంబంధించిన పాస్ బుక్ లో తప్పులు కారణమేదయినా పరిష్కరించి రుణమాఫీ జరిగేలా చూడటమే ఈ స్పెషల్ డ్రైవ్ ముఖ్య ఉద్దేశమని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు తెలిపారు. రుణమాఫీకి అర్హులైన ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకూడదనే స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు. కాబట్టి రుణమాఫీ కాని రైతులు ఆందోళనకు గురికావద్దని రేవంత్ ప్రభుత్వం సూచించింది.

## దేశ వ్యాప్తంగా బంద్ ఐన వైద్య సేవలు

మొదటి పేజీ తరువాయి

బంద్ కావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కేంద్రం స్పందించింది. తక్షణమే సమ్మె విరమించాలని కోరింది. వైద్యుల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రకటన చేసింది. దేశంలో సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే విధుల్లో చేరాలని విజ్ఞప్తి చేసింది. కోల్‌కతా ఘటనను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా భారత వైద్య సంఘం శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం 6 గంటల వరకు వైద్య సేవలు బంద్ చేసింది. ఈ క్రమంలో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై స్పందించిన కేంద్రం వైద్యవృత్తిలో ఉన్నవారి భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు తెలియజేయాలని కోరింది.

## డాక్టర్‌పై హత్యాచార ఘటనపై స్పందించిన నిర్భయ తల్లి

మొదటి పేజీ తరువాయి

జరిగింది. ఈ దారుణ ఘటనపై 2012 ఢిల్లీ గ్యాంగ్ రేప్ బాధితురాలు నిర్భయ తల్లి ఆశాదేవి స్పందిస్తూ అఘాయిత్యాలను నిలువరించడంలో సీఎం మమతా బెనర్జీ విఫలమైనట్లు విమర్శించారు. నిందితులను శిక్షించడానికి బదులుగా నిరసన ప్రదర్శనలతో డైవర్ట్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఘటనలో ప్రజలను ఆమె తప్పుదోవ పట్టిస్తున్నారు. ఆమె కూడా మహిళే అని, రాష్ట్ర సీఎంగా ఉన్న ఆమె నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే సమయంలో అత్యాచారాలకు పాల్పడుతున్న వారి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన శిక్షను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతాయన్నారు. కోల్‌కతా మెడికల్ కాలేజీలో అమ్మాయిలకు రక్షణ లేకుంటే, అప్పుడు దేశంలోని మహిళలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ఆమె ప్రశ్నించారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2024 – 25 విద్యా సంవత్సరానికి డిస్టెన్స్ విధానంలో యూజీ, పీజీ, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులో అడ్మిషన్స్‌కు అర్హులైన అభ్యర్థుల నుంచి అప్లికేషన్స్ కోరుతోంది.

కోర్సులు: డిగ్రీ ప్రోగ్రామ్: బీఏ, బీకాం, బీఎస్సీ

పీజీ ప్రోగ్రామ్: ఎంఏ: జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్/ ఎకనామిక్స్/ హిస్టరీ/ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్/ పొలిటికల్ సైన్స్/ సోషియాలజీ/ ఇంగ్లీష్/ తెలుగు/ హిందీ/ ఉర్దూ.

ఎంఎస్సీ: మ్యాథ్స్/ అప్లైడ్ మ్యాథ్స్/ సైకాలజీ/ బోటనీ/ కెమిస్ట్రీ/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ ఫిజిక్స్/ జువాలజీ. 3. ఎంకాం, 4. ఎంఎల్ఐఎస్సీ, 5. బీఎల్ఐఎస్సీ.

డిప్లొమా ప్రోగ్రామ్: సైకలాజికల్ కౌన్సెలింగ్/ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్/ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ ఆపరేషనల్ మేనేజ్‌మెంట్/ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్/ హ్యూమన్ రైట్స్/ కల్చర్ & హెరిటేజ్ టూరిజం/ ఉమెన్స్ స్టడీస్/ ఇంటర్నేషనల్ రిలేషన్స్.

సర్టిఫికెట్ ప్రోగ్రామ్: ఫుడ్ అండ్ న్యూట్రిషన్/ లిటరసీ అండ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్/ ఎన్‌జీవోస్ మేనేజ్‌మెంట్/ ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్.

ప్రోగ్రామ్ డ్యురేషన్: యూజీ ప్రోగ్రామ్‌నకు మూడేళ్లు, పీజీ ప్రోగ్రామ్‌కు రెండేళ్లు, ఎంఎల్ఐఎస్సీ/ బీఎల్ఐఎస్సీ/ డిప్లొమా ప్రోగ్రామ్‌నకు ఏడాది, సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌కు ఆరు నెలలు ఉంటుంది.

అర్హత: కోర్సును అనుసరించి పదో తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఆగస్టు 18 వరకు దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలకు www.braouonline.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలి.

## నిరుద్యోగ యువతకు ఎస్సీ కార్పొరేషన్ శుభవార్త

మొదటి పేజీ తరువాయి

యువతి, యువకులకు ఉచిత డ్రైవింగ్ (లైట్, హెవీ మోటార్ వెహికిల్) శిక్షణ అందిచబోతున్నట్లు ప్రకటించింది. ఆసక్తిగల అభ్యర్థులు ఆగస్టు 20లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలాజీ ప్రకటన విడుదల చేశారు. హకీంపేట్ డ్రైవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో

ఈ మేరకు హకీంపేట్ డ్రైవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఉచిత భోజనతోపాటు వసతి సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. లైట్ మోటార్ వెహికిల్ లైసెన్స్ అర్హతకు 18 నుంచి 35 ఏళ్ల లోపల వయసు, 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. హెవీ మోటార్ వెహికిల్ లైసెన్స్‌కు 20 నుంచి 35 ఏళ్ల వయసు, పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ట్రాన్స్‌జెండర్లు సైతం ఈ అవకాశం వినియోగించుకోవాలని, మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

**వంద మంది మహిళలకు ఎలక్ట్రికల్ ఆటోలు**

మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం వంద మంది మహిళలకు ఎలక్ట్రికల్ ఆటోలు ఇవ్వాలని నిర్ణయించింది. మహిళలకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇప్పించే కార్యక్రమాలు మువ్ పేరిట చేపడుతోంది. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని మహిళా ప్రాంగణాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, ఆగస్టు 12 నుంచి శిక్షణ కార్యక్రమాలు మొదలుపెట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వంద ఈ–ఆటోలు అందజేయనున్నారు. మహిళా అభివృద్ధి సహకార కార్పొరేషన్ ద్వారా వాహనాలు పొందినవారు ఓలా, జొమాటో మాదిరి సేవలు మహిళలు అందించేలా చర్యలు తీసుకోబోతున్నట్లు అధికారులు వెల్లడించారు. 18–40 మధ్య వయస్సు ఉన్న మహిళలు, యువతులకు ఉపాధి కల్పనలో భాగంగా వివిధ కోర్సులలో శిక్షణ, నైపుణ్య కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఛైర్‌పర్సన్ బండ్రు శోభారాణి తెలిపారు.

## ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తుదారులకు మరో అవకాశం



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్‌ఆర్ఎస)కు దరఖాస్తు చేసిన సందర్భంగా జత చేయని పత్రాలను తిరిగి అప్‌లోడ్ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ మేరకు సమాచారం అందుకున్న దరఖాస్తుదారులు పూర్తి వివరాలతో మరోసారి దరఖాస్తు చేసుకోవాలని పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తుల్లో 75 శాతం దరఖాస్తులకు పూర్తి స్థాయిలో పత్రాలను జత చేయలేదని, ఆయా పత్రాలను తిరిగి అప్‌లోడ్ చేసేందుకు దరఖాస్తుదారులకు అవకాశం కల్పించామన్నారు. ఎల్‌ఆర్ఎస్ పోర్టల్‌లో ఈ మేరకు అప్‌లోడ్ చేసేందుకు వెసులుబాటు కల్పించామని తెలిపారు. దరఖాస్తుతోపాటు సేల్ డీడ్, ఈసీ, మార్కెట్ విలువ సర్టిఫికెట్, లేఅవుట్ కాపీ వంటి పత్రాలను జత చేసి అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు తమ మొబైల్ నంబరు, చిరునామా లేదా దరఖాస్తు వివరాలను మొబైల్‌కు వచ్చే ఓటీపీ ద్వారా సవరించుకోవచ్చని సూచించారు. సందేహాల నివృత్తి కోసం మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో, జిల్లా కలెక్టరేట్లలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశారని తెలిపారు. ఇప్పటి వరకు 60,213 దరఖాస్తులను ఆమోదించినట్టు దానకిశోర్ తెలిపారు. ఫీజు కింద రూ.96.60 కోట్ల ఆదాయం సమకూరిందన్నారు. కాగా 2020 ఆగస్టు 31 నుంచి అక్టోబరు 31 వరకు గత ప్రభుత్వం ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులను స్వీకరించింది. రాష్ట్రంలోని అన్ని పంచాయతీలు, మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల నుంచి దాదాపు 25.70 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. హెచ్ఎండీఏ పరిధిలో 3.58 లక్షల దరఖాస్తులు, జీహెచ్ఎంసీ పరిధిలో 1.06 లక్షలు, మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీల నుంచి 13.69 లక్షలు, గ్రామ పంచాయతీల నుంచి 6 లక్షల దరఖాస్తులు, అర్బన్ డెవల్‌పమెంట్ అథారిటీల నుంచి 1.35 లక్షల దరఖాస్తులు అందాయి. గత నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు మూడు నెలల్లో మోక్షం లభించే అవకాశం ఉంది. ఎల్‌ఆర్ఎస్ ప్రక్రియ పూర్తయితే ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.10 వేల కోట్లు జమ అవుతాయని అంచనా.

## ఫ్యూచర్ సిటీగా ముచ్చర్లకు అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు

మొదటి పేజీ తరువాయి

ఆలోచిస్తోంది. ఇది ఎంత వరకు సాధ్యం, ఏ మార్గంలో ఇది సాధ్యమనే విషయాలపై అధ్యయనం చేయాలని నిర్ణయానికి అధికారులు వచ్చారు. మెట్రో రెండో దశ విస్తరణ ప్రక్రియ వేగంగా సాగుంది. ఈ విస్తరణ ముచ్చర్ల వరకు చేస్తే ఎలా ఉంటుందని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ మేరకు విస్తరణ ప్రణాళికలు రెడీ చేస్తున్నారు. శంషాబాద్ వరకు మెట్రో విస్తరించాలని ఇప్పటికే నిర్ణయించారు. ఇప్పుడు అది ముచ్చర్ల వరకు పొడిగించాలని ప్లాన్ చేస్తున్నారు. ముచ్చర్ల వరకు మెట్రో విస్తరిస్తే జరిగే పరిణామాలు, ఫీజిబులిటీ, అలైన్మెంట్, రూట్, భూసేకరణ ఇలా ప్రతి అంశంపై అధికారులు క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నారు. అన్నింటినీ పరిశీలించిన తర్వాతా రెండో దశ విస్తరణలో భాగంగా పూర్తి ప్రాజెక్టు రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వనున్నారు. ముచ్చర్ల వరకు మెట్రో విస్తరణకు గ్రీన్ సిగ్నల్ లభించినట్టైతే ఇప్పటి వరకు అనుకున్న విస్తరణ మరింతగా పెరిగిచే ఛాన్స్ ఉంది. ఇప్పటి వరకు 78.5 కిలోమీటర్ల మేర విస్తరించాలని అనుకున్నారు. కానీ ఇందులో ముచ్చర్ల చేరితే మాత్రం అంచనా వ్యయం, కిలోమీటర్లు పెరగొచ్చు. పది కోట్ల వరకు ఖర్చు అంచనా పెరగొచ్చని అంటున్నారు. ఎందుకంటే శంషాబాద్ నుంచి ముచ్చర్లకు మెట్రో నడపాలంటే మరో 35 కిలోమీటర్లు అదనంగా ట్రాక్ వేయాల్సి ఉంటుంది. శంషాబాద్ నుంచే కాకుండా నగరంలోని ఇతర మెట్రో మార్గాల నుంచి కూడా ముచ్చర్లకు వెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు. ముచ్చర్లలో ఫ్యూచర్ సిటీ నిర్మాణం ప్రభుత్వం భారీగా ప్లాన్ చేస్తోంది. ఇక్కడ దాదాపు 20 వేల ఎకరాలను సేకరించింది. దాన్ని వివిధ జోన్లుగా విభజించి అభివృద్ధి చేస్తోంది. ఐటీ హబ్లు, స్పోర్ట్స్ మైదానాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, పర్యాటకం, వినోదం అన్నింటికీ ఇక్కడ స్థానం ఉండేలా ప్లాన్ చేస్తోంది ప్రభుత్వం. ఈ మధ్య అమెరికా వెళ్లిన రేవంత్ రెడ్డి టీం ఈ ముచ్చర్లలో కట్టబోయే సిటీనే ఎక్కువగా ప్రమోట్ చేశారు. ఏఐ టెక్నాలజీతో నిర్మించబోతున్న నగరంగా చెప్పుకొచ్చారు. అందుకే అన్ని మౌలిక సదుపాయాలు అక్కడ ఉండేలా ముఖ్యంగా ట్రాన్స్పోర్టు సమస్య లేకుండా ఉండేందుకు ప్లాన్ చేస్తున్నారు.

## రుణమాఫీ కానీ రైతుల వివరాలు సేకరనకు బీఆర్ఎస్ నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

అందజేయాలని నిర్ణయం తీసుకున్నది. ఈ విషయాన్ని శనివారం తెలంగాణ భవన్ వేదికగా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు మొదలు పెట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క రైతుకి రుణమాఫీ అయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. ప్రతి మంత్రి నియోజకవర్గం నుంచి మొదలుకొని ముఖ్యమంత్రి నియోజకవర్గం వరకు మొదట వివరాలు సేకరించి ప్రభుత్వానికి అందిస్తామని తెలిపారు. అప్పటికి కూడా రైతులకు న్యాయం జరగకుంటే ప్రత్యక్ష ఉద్యమానికి శ్రీకారం చుడతామని కీలక ప్రకటన చేశారు. తమ కాల్ సెంటర్‌కి దాదాపు లక్షా 20 వేల ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. రాష్ట్రంలో కనీసం 40% మంది రైతులకు రుణమాఫీ కాలేదు. ఆ రైతులంతా తీవ్ర ఆందోళనలో ఉన్నారు. తక్షణమే రైతులందరికీ న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## దొంగే దొంగ అన్నట్లుగా సీఎం రేవంత్ రెడ్డి శైలి : హరీష్ రావు

మొదటి పేజీ తరువాయి

రుణమాఫీ చేశారు. రూ.14వేల కోట్లు కోత పెట్టి రుణమాఫీ పూర్తి అయ్యింది అంటున్నారు. సీఎం నీది నోరా? మోరా? రైతుల సంఖ్య 47లక్షలు అని చెప్పి 22లక్షల మంది రైతులకు మాత్రమే చేశారు. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేదు. ఇంకా సిగ్గులేకుండా రుణ మాఫీ చేశామని సంకలు గుద్దుకుంటున్నరు అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిందన్నారు. తాము 17వేల కోట్లతో లక్ష రుణమాఫీ చేస్తే 36లక్షల మంది రైతులకు రుణ మాఫీ జరిగిందన్నారు. కాంగ్రెస్ 17వేల కోట్లతో రుణ మాఫీ పూర్తిగా ఎలా అవుతుందని మాజీమంత్రి ప్రశ్నించారు. రేవంత్‌కు హరీష్ రావు సవాల్

రేవంత్ ఎక్కడకు చెబితే అక్కడకు వస్తా ప్లేస్ నువ్వే డిసైడ్ చెయ్ సంపూర్ణ రుణమాఫీ అయిందో? లేదో? రైతులనే అడుగుదాం? నీ చరిత్ర ఏందో నా చరిత్ర ఏందో ప్రజలకు తెలుసు. మాట తప్పే చరిత్ర నీది? కొడంగల్‌లో ఓడితే రాజీనామా చేస్తా అని చెప్పి మాట తప్పింది నువ్వు తెలంగాణ కోసం మాట మీద నిలబడి రాజీనామా చేసిన చరిత్ర నాది. ఆరు గ్యారంటీలు, రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని చెప్పిన కానీ రుణమాఫీ కూడా సంపూర్ణంగా కాలేదు. రేవంత్ రెడ్డి ఎనిమిది నెలల ప్రయాణం మోసం. రైతు బంధు ఎగ్గొట్టి రుణమాఫీ కూడా పూర్తిగా చేయలేదు. రుణమాఫీ పై శ్వేత పత్రం విడుదల చేయండి రుణాలు తీసుకున్న మొత్తం రైతుల సంఖ్య ఎంత, రుణమాఫీ అయిన రైతుల సంఖ్య ఎంతనో పూర్తి వివరాలు బయట పెట్టాలిరేవంత్ పరిపాలనలో ఫ్లాప్ రేవంత్ తొండిలో తోపు బూతులు తిట్టడంలో టాప్ రుణమాఫీ చేయనందుకు రాజీనామా చేయాల్సింది నువ్వే సిగ్గులేకుండా నన్ను రాజీనామా చేయమంటున్నారు అంటూ విరుచుకుపడ్డారు.

## 19 వేల మెగావాట్ల ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదన



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో గతంలో ప్రతిపాదించిన నాలుగు జిల్లాలు విండ్ సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటుకు అనువుకాదని రాష్ట్ర ప్రభుత్వం తేల్చింది. ఆ నాలుగు జిల్లాల్లో ప్లాంట్లు పెట్టలేమని, ఆయా ప్రతిపాదనలను విరమించుకోవాలని కేంద్రాన్ని కోరనున్నది. గత ప్రతిపాదనలను మార్చాలని కేంద్ర విద్యుత్తు శాఖకు త్వరలోనే లేఖను రాయనున్నది. వాటి స్థానంలో కొత్త జిల్లాలను రాష్ట్ర ఇంధశాఖ ప్రతిపాదించింది. తొలుత ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో 19 వేల మెగావాట్ల విండ్ సోలార్ విద్యుదుత్పత్తి ప్లాంట్లను నిర్మించేందుకు కేంద్ర విద్యుత్తుశాఖ గతంలో గుర్తించింది. ఆయా జిలాల్లో కొత్త పాంట్లను నిర్మించాలని సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ఇంధనశాఖ అధికారులు అధ్యయనం చేశారు. ఆయా జిల్లాల్లో ప్లాంట్ల ఏర్పాటుకు పలురకాల ప్రతిబంధకాలు ఉన్నట్టు అధికారుల అధ్యయనంలో తేలింది. ప్లాంట్ల నిర్మాణం, గ్రిడ్ కనెక్టివిటీ వంటి సమస్యలు తలెత్తుతాయని, ప్లాంట్ల ఏర్పాటుకు ఆ ప్రాంతాలు అనువుకాదని తేలింది. భూముల ధరల భయం తొలుత ఎంపిక చేసిన ఆ నాలుగు జిల్లాల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు భూముల లభ్యత తక్కువగా ఉన్నది. ప్లాంట్ల ఏర్పాటుకు వేలాది ఎకరాల భూమి కావాల్సి ఉండటం, అక్కడ సాగుభూములే అధికంగా ఉండటం, భూముల ధరలు చుక్కలనంటుతున్నాయి. భూసేకరణ సమస్యగా మారనున్నది. దీంతో ఆయా జిల్లాల్లో సోలార్‌ప్లాంట్లు నిర్మించడం కష్టమని అధికారులు తేల్చారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ఇంధనశాఖ అధికారులు ఇతర జిల్లాలను ప్రతిపాదించారు. అధికంగా మైదాన ప్రాంతం, బీడు భూములు ఉండటం, ప్రభుత్వ భూముల్లోనూ ప్లాంట్ల ఏర్పాటుకు వీలుంటుందని భావించారు. కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్, జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కొత్త పాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదించారు.

## దసరా నుండి ప్రారంభమవనున్న స్కిల్ యూనివర్సిటీ

హైదరాబాద్, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): దసరా నుంచి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభమవుతుందని సీఎస్ శాంతి కుమారి చెప్పారు. శనివారం సెక్రటేరియట్ లో ఈ స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం, విధి విధానాల ఖరారు, కోర్సుల ప్రారంభం తదితర అంశాలపై నేడు ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు రూపుదిద్దుకున్నాఈ వర్సిటీకి ఆనంద్ మహీంద్రను చైర్మన్ గా, శ్రీనివాస సి రాజును కో చైర్మన్ గా నియమించామని అన్నారు. మొత్తం 20 కోర్సులు ప్రారంభించాలని భావించామని, ఈ సారి ఆరు కోర్సులను ప్రారంభిస్తామని అన్నారు. ముచ్చర్ల వద్ద కేటాయించిన 57 ఎకరాల స్థలంలో ఈ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకు స్థాపన చేశారని, ఈ నిర్మాణ పనులు ముగిసేంతవరకు ఈ యూనివర్సిటీ ని తాత్కాలిక భవనంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇందుకు గాను, ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా గానీ, నాక్ లేదా నిథమ్ లో నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో దాదాపు 140 కంపెనీలు భాగస్వామ్యం కావడానికి ఆసక్తి చూపుతున్నాయని, దాదాపు 20 కోర్సులను ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందించగా, తొలుత స్కూల్ ఆఫ్ ఈ–కామర్స్, లాజిస్టిక్స్ రిటైల్ విభాగంలోనూ సర్టిఫికెట్ కోర్స్‌లు, డిప్లొమా కోర్సులను ప్రారంభించనున్నట్టు తెలిపారు. వివిధ విభాగాల్లో శిక్షణ నిమిత్తం దేశంలోని ప్రముఖ కార్పొరేట్ సంస్థలైన ఎస్బీఐ, న్యాక్ డాక్టర్ రెడ్డీస్, టీవీఏజీఏ, అదానీ సంస్థలు భాగస్వాములుగా ఉండేందుకు అంగీకరించాయని అన్నారు. వీరితోపాటు సీఐఐ కూడా ముందుకు వచ్చిందని వెల్లడించారు. ఈ యూనివర్సిటీ కి సంబందించిన లోగో ను, వెబ్ సైట్ ను ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ యూనివర్సిటీ లో కోర్సు పూర్తి చేసిన వారికి ఆకర్షణీయమైన వేతనంతో కూడిన ఉద్యోగ కల్పనకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు.

## మంకీ పాక్స్‌పై కేంద్ర మంత్రి జేపీ నడ్డా సమీక్ష

**దేశంలో మంకీపాక్స్ కేసులు నమోదు కాలేదు**

**కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడి**



న్యూ ఢిల్లీ, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): దేశంలో ఇప్పటి వరకు మంకీపాక్స్ కేసులు నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ మంకీపాక్స్‌ను అంతర్జాతీయంగా ఆందోళన కలిగించే ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించిన దృష్ట్యా, కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా శనివారం న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో కోతుల పరిస్థితి మరియు సంసిద్ధతను సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. అన్ని విమానాశ్రయాలు, ఓడరేవులు మరియు గ్రౌండ్ క్రాసింగ్‌లలోని ఆరోగ్య విభాగాలను సున్నితం చేయడం, పరీక్షా ప్రయోగశాలలను సిద్ధం చేయడం మరియు ఏదైనా కేసులను గుర్తించడం, వేరుచేయడం మరియు నిర్వహించడం కోసం ఆరోగ్య సదుపాయాలను సిద్ధం చేయడం వంటి చర్యలు ఉన్నాయి. పరిస్థితిని సమీక్షించేందుకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన, సంబంధిత రంగాలకు చెందిన నిపుణులతో కూడిన జాయింట్ మానిటరింగ్ గ్రూప్ మీటింగ్ శుక్రవారం జరిగినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. స్థిరమైన ప్రసారంతో పెద్ద వ్యాప్తి చెందే ప్రమాదం ప్రస్తుతం దేశానికి తక్కువగా ఉందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆరోగ్య మంత్రిత్వ శాఖ పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తోంది. సమావేశంలో, మంకీపాక్స్ అంటువ్యాధులు సాధారణంగా స్వీయ–పరిమితం, 2 మరియు 4 వారాల మధ్య ఉంటాయి మరియు రోగులు సాధారణంగా సహాయక నిర్వహణతో కోలుకుంటారు. సంక్రమణకు సోకిన కేసుతో సుదీర్ఘమైన సన్నిహిత సంబంధాలు అవసరమని మరియు సాధారణంగా లైంగిక సంపర్కం, శరీర ద్రవాలతో ప్రత్యక్ష సంబంధం లేదా వ్యాధి సోకిన వ్యక్తి యొక్క కలుషితమైన దుస్తుల ద్వారా ప్రసారం చేయబడుతుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

## విద్యుత్ బిల్లుల చెల్లింపునకు మళ్లీ పాత విధానమే

మొదటి పేజీ తరువాయి

డిజిటల్ చెల్లింపులకు గతంలో డిస్కమ్ లు గుడ్ బై చెప్పగా తాజాగా ఆదే విధానాన్ని మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపాయి. యూపీఐల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించడాన్ని అడ్డుకోవడంతో పెద్ద ఎత్తున బకాయిలు పేరుకుపోయినట్టు అధికారులు గుర్తించారు. దాంతో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు షాక్ అయ్యారు. ఈ క్రమంలోనే ఫోన్ పే చెల్లింపులను పునరుద్ధరించినట్లు ఉన్నతాధికారులు చెప్పారు. టీజీ ఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ యాప్ తో పాటుగా ఫోన్ పే ద్వారా కరెంటు బిల్లులను చెల్లించవచ్చని అధికారులు తెలిపారు. ఒకప్పుడు విద్యుత్ వినియోగదారులు ప్రతినెలా విద్యుత్ కార్యాలయాలకు వెళ్లి గంటల తరబడి క్యూలో నిలబడి బిల్లులు చెల్లించేవారు. వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న డిస్కమ్ లు యూపీఐ ద్వారా విద్యుత్ బిల్లులను చెల్లించే అవకాశం కల్పించింది. వినియోగదారులు ఫోన్ పే, గూగుల్ పే ఈజీగా చెల్లించేవారు. సజావుగా సాగుతున్న తరుణంలో ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం ఈ చెల్లింపులు కుదరదని నెల రోజుల క్రితమే డిస్కమ్ లు నిర్ణయం తీసుకున్నాయి. ఇది బెడిసికొట్టిందని తెలిసి మళ్లీ పాత పద్ధతిని అనుసరిస్తున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## కోరలు సాచిన మరో మహమ్మారి

వైరల్ వ్యాధుల విజృంభణ ఇటీవలి కాలంలో ఎక్కువవుతోంది. వైరస్ అంటే లాటిన్ భాషలో విషమని అర్థం. ఈ పేరును సార్థకం చేసేలా.. కంటికి కనిపించని అకణజీవులు మారణహోమం సృష్టిస్తున్నాయి. ఎబోలా, జికా, డెంగీ, సార్స్, కరోనా వంటి వైరస్ లన్నీ ఈ కోవకు చెందినవే. ఒకప్పుడు ఉష్ణమండల దేశాలకే వైరల్ వ్యాధులు పరిమితమని భావించేవారు. ఇప్పుడు అవి ఎల్లలు దాటి ప్రపంచ దేశాలన్నింటికీ వ్యాపిస్తున్నాయి. రెండు నెలల క్రితం కేరళ, గుజరాత్ రాష్ట్రాలను వణికించిన నిఫా, చాందీపూర్ వైరస్ లను మరచిపోకముందే, మంకీపాక్స్ రూపంలో మరో అంటువ్యాధి ముంచుకొస్తోందన్న వార్తలు భారతీయుల వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. ముట్టుకుంటే చాలు అంటుకునే ఈ వ్యాధి కరోనాకంటే ప్రమాదకరమైనదనే వదంతులు కూడా ఊపందుకోవడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఆమాటకొస్తే, మంకీపాక్స్ అనేది ఇప్పటికిప్పుడే వెలుగుచూసిన కొత్తరకం వ్యాధేమీ కాదు. దీని మూలాలు 1950 చివరినాళ్లలోనే బయటపడ్డాయి. అప్పట్లో ఆఫ్రికా దేశాల్లోని కొన్ని రకాల కోతి జాతుల్లో ఈ వైరస్ బయటపడటంతో దీనికి మంకీపాక్స్ అనే పేరొచ్చినా, ఇటీవలే ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనికి ఎంపాక్స్‌గా నామకరణం చేసింది. వెనుకబడిన ఆఫ్రికా దేశాల్లో వెలుగుచూసిన మంకీపాక్స్ వైరస్‌పై అప్పట్లో శాస్త్రవేత్తలు అంతగా దృష్టి సారించకపోవడమే ప్రస్తుత అనర్థాలకు కారణం.

తాజాగా ఈ వ్యాధి మళ్లీ ఆఫ్రికాలోనే బయటపడి 500 మంది ప్రాణాలను కబళించగా, మరో 30 వేలకు పైగా రోగులు దీనిబారిన పడినట్లు తెలుస్తోంది. ఈసారిమాత్రం ఆఫ్రికాకు పరిమితం కాకుండా ఐరోపా, ఆసియా దేశాలకూ ఎంపాక్స్ విస్తరిస్తూ, మానవాళికి సవాల్ విసురుతోంది. వ్యాధిగ్రస్థులు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వారి నోటినుంచి లేదా ముక్కునుంచి ఎదుటివారికి వైరస్ వ్యాపించడం కరోనా లక్షణం కాగా, మంకీపాక్స్ మాత్రం కేవలం రోగిని ముట్టుకున్నంతమాత్రాన సోకుతుంది. నోరు, ముక్కు స్రావాల వల్ల కూడా ఇది వ్యాప్తి చెందుతుందని అంటున్నారు.జ్వరం, ఒంటి నొప్పులు, శరీరంపై పొక్కులు ఏర్పడటం, గొంతు ఎండిపోవడం దీని ప్రధాన లక్షణాలు. వ్యాధి సోకిన 21 రోజుల్లో ఎప్పుడైనా బయటపడే ఈ వ్యాధికి సకాలంలో చికిత్స జరగకపోతే ప్రాణాంతకమని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కరోనాలో వివిధ రకాల వేరియంట్లు ఉన్నట్లే, ఎంపాక్స్‌లోనూ రెండు రకాల వేరియంట్లు ఉన్నాయని, వీటిలో క్లాడ్ 1 రకం ప్రమాదకరమైనదని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ఎంపాక్స్ వ్యాధి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించడం తాజా పరిణామం. ఈ మహమ్మారి వ్యాధికి ప్రత్యేకమైన మందులేమీ లేవు. విచిత్రమేమంటే ఎంపాక్స్ నివారణకు రెండు రకాల టీకాలు గతంలోనే వినియోగంలోకి వచ్చినా, అనేక దేశాల్లో వీటికి అనుమతులు లేవన్న వార్తలు కలవరం కలిగిస్తున్నాయి. ప్రస్తుతం వ్యాధి తీవ్రత దృష్ట్యా ప్రపంచ ఆరోగ్య సంస్థ వ్యూహాత్మక సలహా విభాగం ఆదరాబాదరా ఈ టీకాల వినియోగానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ కారణంగా ఎంపాక్స్ టీకాల తయారీ, పంపిణీ వేగం అందుకునే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతానికి మాత్రం అనేక దేశాల్లో మశూచికి వాడే వ్యాక్సీన్‌నే వాడుతున్నారు. ఇది ప్రభావవంతంగా పనిచేస్తోందని కితాబు ఇస్తున్న శాస్త్రవేత్తలు, వైద్యులూ లేకపోలేదు. మూడేళ్ల క్రితం ప్రపంచవ్యాప్తంగా కరోనా సృష్టించిన మారణహోమం అంతా ఇంతా కాదు. దీనిబారిన పడి లక్షలాది మంది అసువులు బాయగా, ఇప్పటికీ దీని ప్రభావం ఎక్కడో ఒక చోట కనిపిస్తూనే ఉంది. అంటువ్యాధులు ప్రబలినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో మానవాళికి కరోనా పాఠాలు నేర్పింది. అయినప్పటికీ ఎంపాక్స్ విషయంలో స్వీయజాగ్రత్తలు పాటించడం తప్పనిసరి. అదే సమయంలో ఈ మహమ్మారి వ్యాధి గురించి ప్రభుత్వాలు విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రజలలో అవగాహన పెంపొందించడం అత్యవసరం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలు అన్ని ఆసుపత్రులలోనూ యాంటీ వైరల్ మందులు అందుబాటులో ఉంచడంతోపాటు విమానాశ్రయాలలో ప్రయాణికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం మంచిది. ముఖ్యంగా ఆఫ్రికా దేశాలనుంచి వచ్చేవారి పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి. అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం, గ్రామ స్థాయిలోనూ ఆరోగ్య కేంద్రాలను తగిన ఔషధాలు, సిబ్బందితో బలోపేతం చేయడం ద్వారా ఎంపాక్స్‌ను మొగ్గలోనే అరికట్టడం వీలవుతుంది.

# అర్హులకు పోడు పట్టాల అందించేందుకు కార్యాచరణ

### రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయల శాఖ మంత్రి కొండా



ములుగు, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): అర్హులకు పోడు పట్టాల అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ తెలిపారు. శనివారం రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్కతో కలిసి పోడు భూముల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్రంలో అటవీ భూముల విస్తీర్ణం, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ చట్టం, జారీ చేసిన పోడు భూముల పట్టాలు, పెండింగ్లో ఉన్న దరఖాస్తులు మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉన్నత అధికారులు వివరించారు.

ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం 13 డిసెంబర్ 2005 నాటికి సాగు చేస్తున్న గిరిజనులు, లేదా 13 డిసెంబర్ 2005 నాటికి మూడు తరాలపాటు సాగు చేసిన గిరిజనేతరులకు పోడు భూముల పట్టా పంపిణి అర్హులని అధికారులు పేర్కొన్నారు. మన రాష్ట్రంలో ఇప్పటి వరకు 2,30,735 మంది అర్హులను గుర్తించి వారికి 6,69,676 ఎకరాల అటవీ భూమి పట్టాలు పంపిణీ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు ఆమోదించిన ఆర్ఓఎఫ్ఆర్ దరఖాస్తుల పట్టాలు లబ్ధిదారునికి చేరాయో లేదో నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. మన రాష్ట్రంలో ఇప్పటివరకు పంపిణీ చేసిన పోడు పట్టాల వివరాలు, పెండింగ్ ఉన్న దరఖాస్తులు, ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో సాగు జరుగుతున్న అటవీ భూముల వివరాలతో కూడిన నివేదిక అటవీశాఖ, గిరిజన శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా రూపొందించి సమర్పించాలని మంత్రి ఆదేశించారు. పోడు భూముల పట్టా కోసం పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, అర్హత ఉంటే వారికి పట్టా పంపిణీకి చర్యలు తీసుకోవాలని, సదరు దరఖాస్తును తిరస్కరించే పక్షంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేస్తూ నివేదిక అందించాలని అన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం గతం నుంచి సాగు చేసుకుంటున్నా అటవీ భూములకు మాత్రమే పట్టాలు అందించాలని, కొత్తగా రాష్ట్రంలో ఇంచ్ అటవీ భూమి కూడా సాగు చేయడానికి వీలు లేదని, అటవీ భూముల సంరక్షణకు అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నూతన ఆక్రమణలు జరగడానికి వీలులేదని మంత్రి స్పష్టం చేశారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర గిరిజనులకు, ఆదివాసీలకు మాత్రమే పట్టాలు మంజూరు చేయాలని, వలస వచ్చి నూతనంగా అటవీ ప్రాంతంలో చెట్లు నరికివేత చేయాలని చూస్తే కఠినంగా వ్యవహరించాలని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, గిరిజనులకు అటవీశాఖ వ్యతిరేకం అనే భావన తొలగించే విధంగా పని చేయాలని అన్నారు. కొత్తగా అడవుల నరికివేత జరగకుండా అటవీ శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అటవీ భూములు చెట్ల నరికివేత వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రి తెలిపారు. అటవీ భూముల్లో స్మగ్లింగ్ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు కావాలని మంత్రి సీతక్క ఆదేశించారు. పెండింగ్ పోడు భూముల పట్టా దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని సూచించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్ట ప్రకారం అర్హులందరికీ పట్టాలు అందజేయాలని తెలిపారు. అటవీ భూముల అనుమతుల కారణంగా గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రోడ్డు సౌకర్యం, త్రాగు నీరు, ఆసుపత్రి వంటి మౌలిక వసతుల కల్పన పనులకు అటవీ అనుమతులు త్వరగా వచ్చేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ఫాలో అప్ చేయాలని మంత్రి ఆదేశించారు. పట్టాలు మంజూరు చేసిన పోడు భూములలో రైతులు పామ్ ఆయిల్, జీడి మామిడి తోటలు మొదలగు లాభదాయక పంటలు సాగు చేసేలా రైతులకు అవసరమైన సహకారాలు, సూచనలు అందించాలని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి డి పోచ%శీ% సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు పోడు పట్టాల అందించేందుకు పటిష్ఠ కార్యాచరణ

### రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయల శాఖ మంత్రి కొండా సురేఖ





మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): అర్హులకు పోడు పట్టాల అందించేందుకు పటిష్ట కార్యాచరణ. రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయల శాఖ మంత్రి కొండా సురేఖ అర్హులకు పోడు పట్టాల అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ తెలిపారు. శనివారం రాష్ట్ర అటవీ ,పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) తో కలిసి పోడు భూముల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, డిఎఫ్ఓ బత్తుల విశాల్, తో కలిసి మహబూబాబాద్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. హైదరాబాద్ నుండి మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ పాల్గొన్నారు. రాష్ట్రంలో అటవీ భూముల విస్తీర్ణం, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ చట్టం, జారీ చేసిన పోడు భూముల పట్టాలు, పెండింగ్ ఉన్న దరఖాస్తులు మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉన్నత అధికారులు వివరించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం 13 డిసెంబర్ 2005 నాటికి సాగు చేస్తున్న గిరిజనులు, లేదా 13 డిసెంబర్ 2005 నాటికి మూడు తరాలపాటు సాగు చేసిన గిరిజనేతరులకు పోడు భూముల పట్టా పంపిణి అర్హులని అధికారులు పేర్కొన్నారు. మన రాష్ట్రంలో ఇప్పటి వరకు 2,30,735 మంది అర్హులను గుర్తించి వారికి 6,69,676 ఎకరాల అటవీ భూమి పట్టాలు పంపిణీ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు ఆమోదించిన ఆర్ఓఎఫ్ఆర్ దరఖాస్తుల పట్టాలు లబ్ధిదారునికి చేరాయో లేదో నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. మన రాష్ట్రంలో ఇప్పటివరకు పంపిణీ చేసిన పోడు పట్టాల వివరాలు, పెండింగ్ ఉన్న దరఖాస్తులు, ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో సాగు జరుగుతున్న అటవీ భూముల వివరాలతో కూడిన నివేదిక అటవీశాఖ, గిరిజన శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా రూపొందించి సమర్పించాలని మంత్రి ఆదేశించారు. పోడు భూముల పట్టా కోసం పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, అర్హత ఉంటే వారికి పట్టా పంపిణీకి చర్యలు తీసుకోవాలని, సదరు దరఖాస్తును తిరస్కరించే పక్షంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేస్తూ నివేదిక అందించాలని అన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం గతం నుంచి సాగు చేసుకుంటున్నా అటవీ భూములకు మాత్రమే పట్టాలు అందించాలని, కొత్తగా రాష్ట్రంలో ఇంచ్ అటవీ భూమి కూడా సాగు చేయడానికి వీలు లేదని, అటవీ భూముల సంరక్షణకు అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నూతన ఆక్రమణలు జరగడానికి వీలులేదని మంత్రి స్పష్టం చేశారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర గిరిజనులకు, ఆదివాసీలకు మాత్రమే పట్టాలు మంజూరు చేయాలని, వలస వచ్చి నూతనంగా అటవీ ప్రాంతంలో చెట్లు నరికివేత చేయాలని చూస్తే కఠినంగా వ్యవహరించాలని మంత్రి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, గిరిజనులకు అటవీశాఖ వ్యతిరేకం అనే భావన తొలగించే విధంగా పని చేయాలని అన్నారు. కొత్తగా అడవుల నరికివేత జరగకుండా అటవీ శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అటవీ భూములు చెట్ల నరికివేత వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రి తెలిపారు. అటవీ భూముల్లో స్మగ్లింగ్ జర్గకుండా పక్కా నిఘా ఏర్పాటు కావాలని మంత్రి ఆదేశించారు. పెండింగ్ పోడు భూముల పట్టా దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని సూచించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్ట ప్రకారం అర్హులందరికీ పట్టాలు అందజేయాలని తెలిపారు. అటవీ భూముల అనుమతుల కారణంగా గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రోడ్డు సౌకర్యం, త్రాగు నీరు , ఆసుపత్రి వంటి మౌలిక వసతుల కల్పన పనులకు అటవీ అనుమతులు త్వరగా వచ్చేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ఫాలో అప్ చేయాలని మంత్రి ఆదేశించారు. పట్టాలు మంజూరు చేసిన పోడు భూములలో రైతులు పామ్ ఆయిల్, జీడి మామిడి తోటలు మొదలగు లాభదాయక పంటలు సాగు చేసేలా రైతులకు అవసరమైన సహకారాలు, సూచనలు అందించాలని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) డేవిడ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికోపై జరిగిన అత్యాచారం, హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

**లైంగిక దాడులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సీరియస్ గా తీసుకోవాలి**

**స్పెషల్ ట్రాక్ కోర్టుల ద్వారా శిక్షలను కఠినతరం చేయాలి**

**ఎన్ హెచ్ ఆర్ సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ళ భద్రయ్య**



వరంగల్, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని కోల్ కతా నగరంలో జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారం, హత్యపై అసేతు హిమాచలం దిగ్భ్రాంతికి గురైందని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ నగరంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ దేశంలో బాలికలపై, మహిళలపై రోజురోజుకు లైంగిక దాడులు పెరుగుతున్నాయని వీటిని కట్టడి చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ఆయన అన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా శిక్షలను వేగవంతం చేసి నిందితులను తక్షణమే శిక్షించాలని అభిప్రాయపడ్డారు. స్త్రీలను దేవతలుగా భావించే ఈ దేశంలో స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలపై శిక్షలు అమలు చేయడంలో ప్రభుత్వాలు జాప్యం చేయడం తగదని అన్నారు. ముక్తి ధర్మాన్ని నిర్వర్తించాల్సిన ఉన్నతాధికారులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు. ప్రతి స్త్రీని చెల్లిగా తల్లిగా భావిస్తే ఇలాంటి ఆకృత్యాలు జరగవని అన్నారు. వీటిపై దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మృతురాలికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ గోరపూడి భాస్కరరావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల రవి కిరణ్, హనుమకొండ జిల్లా ఇన్చార్జి ఉచత శ్రీకాంత్, గ్రేటర్ వరంగల్ నాయకులు ఏకాంబరం చిరంజీవి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు నెహ్రూ నాయక్, కోమల శ్రీనివాస్, హనుకొండ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పల్లెబోయిన మహేష్, నాయకులు ఓదెల రవికుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి సెల్ ఫోన్ అప్పగింత




### సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ రికవరీ

ఆత్మకూర్, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన చిన్న మధు మార్చి నెల 18వ తేదీన ఆత్మకూరులో మెయిన్ రోడ్డు పక్కన ఒక షాపు దగ్గర తను ఫోన్ పెట్టి మర్చిపోవడం జరిగింది తిరిగి వెంటనే అక్కడికి వెళ్లి చూడగా తన ఫోన్ దొరకలేదు. వెంటనే స్థానిక ఆత్మకూర్ పోలీసుల సహాయంతో సీఈఐఆర్ నూతన పోర్టల్ లో అప్లై చేయగా ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ ఆధ్వర్యంలో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధ్యతని ఫోన్ ని శనివారం రోజు ఆత్మకూర్ పోలీసులు ట్రస్ట్ చేసి రికవరీ చేసి బాధితునికి ఎస్సై నరేందర్ మొబైల్ ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్ ని ఎవరైనా దొంగలించినా లేదా పోగొట్టుకున్నట్లయితే వారు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి నెంబర్ను https://www.ceir.gov.in వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరచాలని అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ ని పట్టుకోవడం జరుగుతుందని కావున ప్రజలు సి ఐ ఆర్ నూతన అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# మెరుగైన వైద్యం అందించాలని డిప్యూటీ తహసీల్దార్ కు వినతి

## గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి



నేరేడుచర్ల, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని నేరేడుచర్ల మండల డిప్యూటీ తహసిల్దార్ మౌనికకు వినతి పత్రంతో కోరిన సామాజిక కార్యకర్తలు వూట్కూరి భార్గవ్ సైదులు మరియు మిడిసిన మెట్ల సతీష్ లు ఈ సందర్భంగా భార్గవ్ సైదులు సతీష్ లు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో సీజనల్ వ్యాధులు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఇట్టి వ్యాధుల యొక్క రోగులు ప్రభుత్వ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారని వారికి సరైన వైద్యం అందించాలని వారు అన్నారు. ఇటీవల కాలంలో తరచూ వర్షాభావంతో వాతావరణంలో పలుమార్పులచే మరియు వీధులలో విపరీతమైన దోమలు సంక్రమించడం వలన మండలంలోని వివిధ గ్రామాలలో సీజనల్ వ్యాధులు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, వంటి విష జ్వరాలు ప్రబలుతూ ప్రజలు చిన్నపిల్లలు మరియు పెద్దలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామ గ్రామానా హెల్త్ మెడికల్ క్యాంపులు నిర్వహించాలని వారు అన్నారు. ఇట్టి వ్యాధులపై వివిధ ప్రభుత్వ హాస్పిటల్స్ ని ఆశ్రయిస్తున్న రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని నేరేడుచర్ల మండల డిప్యూటీ తాహసీల్దార్ మౌనికకు వినతి పత్రంతో వారు కోరారు.

# వైద్యురాలిపై హత్యాచార ఘటనపై దోషులను శిక్షించాలి



హన్మకొండ, హన్మకొండ 17 (తీన్మార్ న్యూస్): కలకత్తాలోని ఆర్ జి కార్ మెడికల్ కాలేజీ వైద్యురాలిపై మమిత దెబనాద్(31) కొంతమంది వ్యక్తులు కలిసి మానభంగం చేసి అత్యంత కిరాతకంగా చంపివేసిన ఘటనలో దోషులను వెంటనే శిక్షించాలని మమిత మృతికి న్యాయం చేయాలనీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలియ చేస్తున్న నిరసన కారులపై కొంతమంది వ్యక్తులు దాడులు చేయడం జరిగింది. ఈ దాడులకు సంబందించి, అలాగే దేశ వ్యాప్తంగా వైద్యులపై జరుగుతున్న దాడులకు నిరసన తెలియచేస్తు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (%×మీూ%) వైద్యాసేవాలా బందు పిలుపుకు గాను (అత్యవసర సేవలు మినహా) వారికీ మద్దతును తెలియ చేస్తూ తెలంగాణ మెడికల్ సేల్స్ అండ్ రిప్రెసెంటేటివ్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బందును పాటిస్తూ ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో భాగంగా హన్మకొండ తరుపున ర్యాలీ, మరియు రాస్తారోకో నిర్వహించడం జరిగింది.

# 18 సం. ల నిండిన వారు ఓటరు జాబితాలో నమోదు

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి
### ఆగస్టు 20 నుంచి బి.ఎల్.ఓ ఇంటింటి సర్వే చేపట్టాలి
### ఓటరు నమోదు కార్యక్రమంపై రాజకీయ పార్టీలతో సమావేశం



ములుగు, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ పకడ్బందిగా రుపొందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ సీఈఓ కార్యాలయం నుంచి అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి ఓటరు జాబితా సవరణ 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, జనవరి 1, 2025 ప్రామాణికంగా ఓటర్ జాబితా సవరణ 2025 కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా నమోదు ప్రక్రియ పై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి అక్టోబర్ 29న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేయాలని, నవంబర్ 28, 2024 వరకు సదరు జాబితా పై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించాలని, రెండు శనివారాలు, ఆదివారాలు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని, డిసెంబర్ 24, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, జనవరి 6, 2025 న తుది ఓటరు జాబితా రుపోందించాలని తెలిపారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18, 2024 వరకు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటికి తిరుగుతూ ఓటరు ధృవీకరణ చేపట్టాలని, ఓటరు జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలను తొలగించి ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలని, జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు చేయాలని అన్నారు. అక్టోబర్ 19 నుంచి అక్టోబర్ 28 వరకు జనవరి ఒకటి 2025 ప్రామాణికంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ముసాయిదా జాబితాన్ని రూపొందించాలని అన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. మరణించిన ఓటర్ల వివరాలను, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఓటర్ జాబితా నుంచి ఫారం 7 ద్వారా తొలగించాలని అన్నారు. 1500 మంది ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేయాలని , అవసరమైన చోట నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు.

ఓటర్ జాబితాలో ఉన్న మల్టీ ఎంట్రీలను తొలగించాలని, అదేవిధంగా ఓటర్ కార్డు పై ఉన్న పొరపాట్లు పరిష్కరించాలని కలెక్టర్ లకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 79 వేల 822 ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సీఈఓ ఆదేశించారు. ఓటరు నమోదుకు సంబంధించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ప్రత్యేక కార్యక్రమాలు రుపొందించి అమలు చేయాలని సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో రెవెన్యూ డివిజన్ అధికారి కే. సత్య పాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో రాజేష్ మృతి పట్ల దిగ్భ్రాంతికి గురైన ఎమ్మెల్యే

### మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు కలెక్టర్ సీఎం కార్యాలయంతో మాట్లాడిన ఎమ్మెల్యే
### రాజేష్ కుటుంబానికి అండగా ఉంటా: ఎమ్మెల్యే రేవూరి



హన్మకొండ, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరుకు చెందిన ఏరుకొండ రాజేష్ ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లి మూడు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతికి గురై వెంటనే రాజేష్ కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రాజేష్ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని వారి కుటుంబ సభ్యులను ఆయన కోరారు. అనంతరం వెంటనే హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మరియు ముఖ్యమంత్రి కార్యాలయం తో ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు ఫోన్లో మాట్లాడి రాజేష్ మృతదేహాన్ని స్వగ్రామానికి త్వరితగతిన తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరినట్లు అలాగే తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి రాజేష్ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు. ఉన్నత చదువులు, మంచి ఉద్యోగాల కోసం అమెరికాకు వెళ్లిన రాజేష్ విగత జీవిగా తిరిగి రావడం బాధాకరమని వారి కుటుంబంలో తీరని. విషాదం నెలకుంటోందని కాంగ్రెస్ ప్రభుత్వం వారి కుటుంబానికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.

# రైతు రుణమాఫీ ఓ నాటకం.. బూటకం

### మాఫీ చేసింది గోరంత ప్రచారం చేసుకుంటుంది కొండంత
### రైతాంగాన్ని కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తుంది
### వాల్మీకి బోయ రాష్ట్ర జేఏసీ కన్వీనర్ మండ్ల రామకృష్ణ డిమాండ్



ఆత్మకూర్, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీది అధికారంలోకి రాకముందు ఓ మాట అధికారంలోకి వచ్చాక ఓ మాట మాట్లాడుతుందని, ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ సర్కార్ నేడు అనేక నిబంధనలను తీసుకువచ్చి దశల వారి రుణమాఫీ చేస్తూ డ్రామాలు మొదలుపెట్టిందని, రుణమాఫీ చేసింది. గోరంత అయితే కొండంత ప్రచారం చేసుకుంటుందని వాల్మీకి బోయ రాష్ట్ర జేఏసీ కన్వీనర్, బి ఆర్ ఎస్ నాయకులు మండ్ల రామకృష్ణ విమర్శించారు.

శనివారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా సహాయాన్ని ఎగ్గొట్టి రుణమాఫీ పేరిట నాటకాలు మొదలు పెట్టిందని, రుణమాఫీ ఓ పెద్ద బూటకమని,అర్హులైన రైతులకు రుణమాఫీ జరగలేదని ఆయన ఆరోపించారు. రుణమాఫీ కేవలం అంకెల గారడీ మాత్రమేనని, రెండు లక్షల లోపు రుణం తీసుకున్న రైతుల్లో నూటికి 40 శాతం మందికి రుణమాఫీ వల్ల లాభం కలగలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రుణమాఫీ అంశంపై దమ్ముంటే శ్వేత పత్రం రిలీజ్ చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రైతుల రుణమాఫీపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని . రుణమాఫీకి అనేక నిబంధనలు విధించి రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు. తెల్ల రేషన్ కార్డుదారులు లేనివారికి రుణమాఫీ లేదు, బంగారం తాకట్టు పెట్టి పంటల కోసం తెచ్చుకున్న లోన్లకు రుణమాఫీ లేదని, 2018 కన్నా ముందు తీసుకున్న రుణాలకు రుణమాఫీ లేదని, ఇలా డొంక తిరుగుడు కారణాలు చెబుతూ తీసుకువచ్చిన 567 రుణమాఫీ జీవో లో పేర్కొన్న నిబంధనలు రైతులకు ఉరి తాళ్ళుగా మారుతున్నాయన్నారు. ఒకవైపు రుణమాఫీ ఎగవేస్తూ మరోవైపు రైతుబంధు ఇవ్వకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను నమ్మించి గొంతు కోస్తున్నదన్నారు. రైతాంగాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కారుకు తగిన గుణపాఠం చెప్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# సార్వత్రిక విద్య ఎంతో సులభమైనది

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



హన్మకొండ, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): ఓపెన్ స్కూల్ ప్రాధాన్యత పై అవగాహనలో భాగంగా శనివారం రోజు హన్మకొండ భవాని నగర్ లోని తన నివాసంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్ ఇంటర్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్, బ్రోచర్ ను ఓపెన్ స్కూల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్ రావుతో కలిసి ఎంఎల్ఏ శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందరికి విద్యను అందించాలనే దృక్పథంతో మధ్యలో చదువు మానివేసిన వారందరు, వారి యొక్క విద్యార్హతలు పెంపోదించుకొనుటకు, సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు, వివిధ వృత్తి పనుల వారు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొని ఆదివారాలు, సెలవు దినాలలో ముఖా ముఖి తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయవచ్చని అన్నారు. ఓపెన్ టెన్త్,ఇంటర్లలో ప్రవేశాలు పొందగోరే అభ్యర్థులు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించి వారి సూచనల మేరకు ఆన్లైన్లో సంబంధిత రుసుము చెల్లించి ప్రవేశాలు పొందాలన్నారు. ప్రవేశాలకు సెప్టెంబర్ 10 చివరి తేది అని,దూర విద్యా విధానంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఓపెన్ %టూజ% మరియు ఇంటర్ కోర్సు లను, డ్రాపౌట్ విద్యార్థులు అందరు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యురాలిపై అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు ఆత్మకూర్ చౌరస్తాలో ధర్నా





ఆత్మకూర్, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): వెస్ట్ బెంగాల్ కలకత్తాలో మహిళ వైద్య విద్యార్థిని పై జరిగిన అత్యాచారాన్ని ఖండిస్తూ ఆత్మకూరు, అమరచింత మండలాల డయాగ్నస్టిక్ సెంటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు చౌరస్తాలో అత్యాచారానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని మరియు వైద్యులకు ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని కోరుతూ అనంతరం కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేందర్ గౌడ్,డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ ముజీబ్,డాక్టర్ అనిల్, డయాగ్నస్టిక్ సెంటర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తిలక్ గౌడ్, శ్రీనివాసులు, బాబ్జి, శ్యామ్, వెంకటేష్, అనిల్, రాజేష్, రాజ్ కుమార్ మరియు వికాస్ కాలేజ్ విద్యార్థులు, ప్రతిభ పారామెడికల్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

### బీఎస్యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంద సురేష్



పరకాల, ఆగస్టు 17 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లాలో ఉన్నటువంటి జర్నలిస్ట్ పిల్లలకు ప్రయివేట్ విద్యాసంస్థలలో ఉచిత విద్యను అందించే విధంగా ప్రభుత్వం చేపట్టాలని బహుజన స్టూడెంట్స్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద సురేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం జర్నలిస్టులకు అనేకమైన హామీలు ఇచ్చి నెరవేర్చకపోవడం బాధాకరం ఈ ప్రభుత్వమైనా ఇచ్చిన హామీలను అమలు పర్చాలి ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారదులుగా ఉండేవారే జర్నలిస్టులు నిరంతరం ప్రజా సమస్యల పైన పత్రిక రూపకంగా వాళ్ళ కష్టాలు బాధలు అని తెలుకొని మన ప్రజల కోసం ప్రభుత్వాలు ఇచ్చే హామీల రాత రూపకంగా రాసే అటువంటి జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించాలి లక్షలలో ఫీజులు తీసుకోవడం సరైన పద్ధతి కాదు అని అధికారులను కోరుతున్నాం రాబోయే రోజులలో వీళ్ళకి ఇచ్చిన హామీలు నెరవేర్చి వారికి వారి కుటుంబానికి న్యాయం చేకూర్చాలని ప్రధానంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

# వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు నమోదుకు అవకాశం



మహబూబాబాద్ జిల్లా, ఆగస్ట్ 17 (తీన్మార్ న్యూస్): వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువ నమోదు అయ్యే అవకాశం ఉన్నందువలన జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులకు కు వచ్చే పేషెంట్స్ లో ప్లేటులెట్స్ తగ్గుతున్న వారి వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియపర్చాలని ఎన్ఎస్ఐ ఏజి పాజిటివ్ వచ్చిన ప్రతి కేసును డెంగీగా నిర్ధారించకుండా నిర్ధారణ కోసం ఎలిసా టెస్ట్ నిమిత్తం తెలంగాణా డయాగ్నస్టిక్ హబ్ కు కు పంపించాలని ప్రతి హాస్పిటల్ లో అందించే సేవలు, బెడ్ చార్జీలు ఇతర సేవల కోసం అయ్యే ధరల పట్టికను తప్పనిసరిగా అందరికి కనిపించే విదంగా జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల యాజామాన్యాలు చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. జి మురళీధర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# బావబామ్మర్దుల మధ్య కోల్డ్ వార్

హైదరాబాద్: వాళ్లిద్దరూ రాజకీయ ఉద్దండ కుటుంబం నుంచి వచ్చిన బావ బావమరుదులు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ప్రజాభిమానాన్ని చూరగొన్నారు. మంత్రి పదవులలంకరించి పదేళ్లుగా తెలంగాణలో రాజకీయ చక్రం తిప్పారు. తీరా అధికారం లేకపోవడంతో ఇప్పుడు అధికార పక్షం మీద విమర్శనాస్త్రాలతో విరుచుకుపడుతున్నారు. అయితే వారిద్దరి మధ్య కొంతకాలంగా కోల్డ్ వార్ నడుస్తోంది. ఒకరు ఔనంటే ఇంకొకరు కాదని..వీళ్ల వ్యవహారంతో అసలే పీకల్లోతు కష్టాలలో ఉన్న ఆ అగ్రనేతతో సహా పార్టీ సీనియర్లు తలలు పట్టుకుంటున్నారు. ఇంతకీ వాళ్లెవరంటే కల్వకుంట్ల కుటుంబ సభ్యులైన కేటీఆర్, హరీష్ రావు.వీళ్లిద్దరి మధ్య గత కొంతకాలంగా గొడవలు రాజుకుంటునే ఉన్నాయి. అయినా పరువు కోసం ఇద్దరూ పైకి బాగానే ఉన్నా ఎవరికి వారు సొంత క్యాడర్ ను నమ్ముకుని వారి మద్దతుతో కొనసాగుతున్నారు.ఎప్పుడైతే కేసీఆర్ తన తర్వాత కేటీఆర్ ని యువరాజుగా ప్రకటించారో అప్పటినుంచే ఈ గొడవలు రాజుకున్నాయి. అయితే వార్తా కథనాలను ఇంతకాలం కొట్టిపారేస్తూ వారిద్దరూ ఒకటే అన్నట్లుగా కలర్ ఇచ్చుకుంటూ వస్తున్నారని రాజకీయ పండితులు చెబుతున్నారు. అయితే గత అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల ఓటమి తర్వాత వీరిద్దరూ తలో దారి అన్నట్లుగా పార్టీ శ్రేణులను సైతం పట్టించుకోవడం లేదని టాక్. పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి వలస వెళుతున్నవారిని సైతం వీరిద్దరిలో ఏ ఒక్కరూ వారించడం లేదు. పైగా వెళ్లిపోయిన వారిలో ఎవరి వర్గం అనుకుంటూ లెక్కలు వేసుకుంటున్నారని పార్టీ వర్గాలే బాహాటంగా చర్చించుకుంటున్నాయి. వీళ్లిద్దరినీ సమన్వయ పరచడం అగ్రనేత కేసీఆర్ వలన కూడా కావడం లేదు. అయితే వీరిద్దరి మధ్య మరో కీలక పరిణామం విషయంలో కోల్డ్ వార్ నడుస్తోంది. తెలంగాణ శ్రీమంతుడుగా ఉన్న బీఆర్ఎస్ కు చెందిన ఓ ప్రముఖుడి సంస్థకు సంబంధించిన విషయంలో వీరిద్దరి మధ్య పొరపొచ్చాలు మరింత ఎక్కువయ్యాయని టాక్. గతంలో కోకాపేట భూముల వేలం విషయంలో అత్యధిక రేటును సొంతం చేసుకున్న ఆ శ్రీమంతుడు బీఆర్ఎస్ విధేయుడు. ఇటీవల కాంగ్రెస్ శ్రేణులు ఆ శ్రీమంతుడి భూముల వ్యవహారంపై విరుచుకు పడుతున్నారు. అయితే కేటీఆర్ మాత్రం తనని, తన వర్గం వారిని టార్గెట్ చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు.ఈ విషయంలో హరీశ్ రావు సైలెంట్ గా ఉన్నారు. ఎవరి గురించో మనం ఎందుకు ప్రభుత్వంపై ఫైట్ చేయాలంటూ కేటీఆర్ కు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

అయినా కేటీఆర్ హరీశ్ మాటలు లెక్క చేయడం లేదు. ఇంకా వారిని వెనకేసుకొస్తున్నారు. ఇప్పటికే అగ్ర నేతల చుట్టూ కేసులు చుట్టుముడుతున్నాయి. ఇలాంటప్పుడు వేరే ఎవరి కోసమో మనం ఎందుకు పోరాడాలి అని హరీశ్ రావు సాధ్యమైనంత వరకూ ఇలాంటి వాటికి దూరంగా ఉంటూ వస్తున్నారు. కానీ కేటీఆర్ మాత్రం తమ అనునాయులను వెనకేసుకొస్తూ వారి కోసం అధికార పక్షంతో గొడవలు పెట్టుకుంటున్నారు.పైగా తన సొంత మీడియాలో కూడా హరీశ్ రావు కు సంబంధించిన వార్తలు ఏమీ కవర్ కానీయకుండా చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. హరీష్ రావుకు సంబంధించిన వార్తలన్నీ లోపల పేజీలలో కానీ అసలు వెయ్యకపోవడం కానీ చేస్తున్నారు. ఇలా ప్రతి అంశంలోనూ ఇద్దరి మధ్య నడుస్తున్న వ్యవహారంతో కేడర్ అన్యాయమైపోతోంది. ఒకరి మీటింగ్ కు మరొకరు గైర్హాజరవుతున్నారు. గ్రూపుల వారీగా విడిపోతున్నారు. మరి ఈ విషయంలో కేసీఆర్ ఏదైనా కఠిన నిర్ణయం తీసుకుంటారేమో అని అంతా ఎదురుచూస్తున్నారు.

# ద్రవిడ పార్టీల బాటలో గులాబీ పార్టీ

హైదరాబాద్: కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు.. చూడడానికి బక్క పల్చని మనిషి. కానీ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పార్టీని స్థాపించి.. శాంతియుద నిరసనలు, సంప్రదింపులు, లాబీయింగ్ ద్వారా స్వరాష్ట్రం సాధించి బక్కోన్ని కాదు బలవంతుడిని అని నిరూపించారు. ఇక స్వరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా కూడా ఆయనే అయ్యారు. వరుసగా రెండు పర్యాయాలు పార్టీని గెలిపించి దాదాపు తొమ్మిదిన్నరేళ్లు తెలంగాణను పాలించారు. కొత్త రాష్ట్రమే అయినా తెలంగాణను అన్ని రంగాల్లో పెద్ద రాష్ట్రాలకు దీటుగా అభివద్ధి చేశారు. తాగు, సాగునీటి సమస్య పరిష్కరించారు.

కొరెంటు కోతలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దారు. ఇందతా ఒక్క రాత్రే జరగలేదు. దీని వెనుక కేసీఆర్ కషి, పట్టుదల, వ్యూహరచన, ప్రణాళిక ఉన్నాయి. కేసీఆర్ వ్యూహాలు ఎవరికీ అంత సులువుగా అర్థం కావు. అందుకే తెలంగాణ రాష్ట్ర సాధన, రెండుసార్లు అధికారంలోకి రావడం వెనుక ఆయన వ్యూహాలే కారణం. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ వ్యూహాలు ఫలించలేదు. అహంకారపూరిత మాటలు, కుటుంబ పాలన, ఉద్యోగాల భర్తీలో వివక్ష, తాను ఏం చేసినా చెల్లుతుందన్న ధోరణి బీఆర్ఎస్ ఓటమికి కారణమయ్యాయి. ప్రస్తుతం ప్రతిపక్షానికి పరిమితమైన గులాబీ బాస్ కేసీఆర్.. ఇప్పుడు రాజకీయ వ్యూహం మార్చినట్లు తెలుస్తోంది. తననే ఎవరైనా ఫాలో కావాలని అనుకునే ఆయన.. ఇప్పుడ ద్రవిడ పార్టీని ఫాలో అవుతున్నారు.తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే పార్టీ నిర్మాణాన్ని కేసీఆర్ అధ్యయనం చేస్తున్నారు. డీఎంకే పార్టీకి, భారత రాష్ట్ర సమితికి కొన్ని పోలికలు ఉన్నాయి. రెండు పార్టీలు కూడా స్థానిక అంశాలను ప్రాతిపదికగా చేసుకొని ఏర్పడ్డవి. రెండు పార్టీల్లోనూ విపరీత ప్రాంతీయ వాదం.. తత్వం ఉంటుంది. రెండూ కూడా జాతీయ పార్టీలను వ్యతిరేకించే పార్టీలు.. ఒక వ్యక్తి సెంట్రిక్‌గా నిర్మాణమైన పార్టీలు. ఇందుకోసమే కేసీఆర్, డీఎంకే పార్టీ స్ట్రక్చర్‌పై అధ్యయనం చేస్తున్నారు. బీఆర్ఎస్ కన్నా ముందే డీఎంకేకి తమిళనాడులో బలమైన పునాదులు ఉన్నాయి. కానీ బీఆర్ఎస్ పార్టీకి ఆ స్థాయిలో బలమైన నిర్మాణం లేదు. అన్నా డీఎంకే ఎన్నిసార్లు అధికారంలోకి వచ్చినా డీఎంకే నుంచి చేరికలు లేవు.. కానీ ఇక్కడ మాత్రం పార్టీ ఫిరాయింపులు విపరీతంగా కనిపిస్తున్నాయి. ఈ విషయంపై దష్టి పెట్టారు కేసీఆర్. ఇందుకోసం మాజీ ఎమ్మెల్యే సుమన్ నేతత్వంలో ఒక బృందాన్ని చెన్నైకి పంపించారు. డీఎంకే ఎమ్మెల్యే శంకర్ ఈ బృందానికి పార్టీకి సంబంధించిన వివరాలను సవివరంగా వెల్లడించారు.డీఎంకేలో ప్రభుత్వం కన్నా పార్టీకే నేతలు అధిక ప్రాధాన్యం ఇస్తారు. ఎవరైనా ఎమ్మెల్యేని మంత్రి పదవి కావాలా..? జిల్లా అధ్యక్ష పదవి కావాలా..? అంటే జిల్లా అధ్యక్ష పదవి వైపే మొగ్గుచూపుతారు.. అక్కడ పార్టీకి అంతగా ప్రాధాన్యం ఇస్తారు.. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కమిటీలు, కమిటీల మధ్య సమన్వయం చాలా బలంగా ఉంటుంది. పార్టీ కార్యాలయాలు ప్రతీరోజు ఏదో కార్యక్రమంతో యాక్టివ్ గా ఉంటాయి. ఎమ్మెల్యేలు మంత్రులు కూడా పార్టీ కార్యాలయాల్లో కార్యకర్తలకు ప్రతీరోజు అందుబాటులో ఉంటారు. పథకాల రూపకల్పన, అమలులోనూ పార్టీ సూచనలే కీలకంగా ఉంటాయి.చెన్నై వెళ్లిన బీఆర్ఎస్ బృందం డీఎంకే పార్టీ విధానాలు, అనుసరిస్తున్న తీరు, పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సంబంధాలు, పార్టీకి నేతలు ఇచ్చే ప్రాధాన్యం తదితర అంశాలు తెలుసుకుంటున్నారు. వాటిని భారత రాష్ట్ర సమితిలోనూ ఇంప్లిమెంట్ చేయాలని గులాబీ బాస్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం చెన్నైలో పర్యటిస్తున్న బీఆర్ఎస్ బృందం హైదరాబాద్ చేరుకున్న వెంటనే కేసీఆర్‌కు నివేదిక ఇస్తుంది. ఆ తర్వాత ముఖ్య నేతల టీం మరోసారి చెన్నై వెళ్తుంది. వచ్చేనెల చివరికి పార్టీలో మార్పులు చేర్పుల విషయంలో డీఎంకేను ఫాలో కావాలన్నది కేసీఆర్ ఆలోచన అని పేర్కొంటున్నారు..

# కుంకుడు సాగుతో లక్షల ఆదాయం

నల్గొండ: ఒకేరకమైన పంటలు సాగు చేయడం వలన దిగుబడి తగ్గుపోతోంది. దీంతో దిగుబడి కోసం రైతులు ఇష్టానుసారం రసాయన మందులు వాడడంతో భూమి నిస్సారం అవుతోంది. దీంతో సాగులో నష్టాలు వస్తున్నాయని చాలా మంది రైతులు ఆందోళన చెందుతున్నారు. కొంతమంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. కొందరు సాగు వదిలేసి ఇతర పనులు చూసుకుంటున్నారు. పట్టణాలకు వలస పోతున్నారు. ఈ తరుణంలో కొంతమంది రైతుల వినూత్న పద్ధతిలో పంటలు సాగుచేస్తూ లాభాలు గడిస్తున్నారు. తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో, తక్కువ మోతాదులో ఎరువులు వాడి ఎక్కువ దిగుబడి, లాభాలు ఆర్జిస్తున్నారు. వ్యవసాయాధికారుల సహకారం, సాంకేతిక పరిజ్ఞానంతో పంటల పండిస్తున్నారు. ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. నల్గొండ జిల్లాకు చెందిన రైతు నీటి వసతి అంతగా లేని తన పొలంలో సంప్రదాయ పంటలకు భిన్నంగా వ్యవసాయం చేస్తున్నాడు. నీటి వసతి లేదని సాగును వదిలేసే రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. కరువు ప్రాంతంలో ఆయన చేపట్టిన వినూత్న ప్రయోగం.. ఇప్పుడు వారి ఇంట సిరులు కురిపిస్తుంది. సుమారు 33 ఏళ్లుగా ఆదాయం పొందుతున్నాడు. అది కూడా ఎకరాకు రూ.13 లక్షలు. ఎక్కువ సాగుభూమి ఉండి తక్కువ నీటి వసతి ఉన్న రైతులు చాలా మంది తమ పొలాలను బీడుగా వదిలేస్తారు. నల్గొండ జిల్లా రైతు లోకసాని పద్మారెడ్డి మాత్రం నీటి వసతి లేకపోయినా ఎకరాకు కేవలం రూ.5 వేల పెట్టుబడితో 33 ఏళ్లుగా ఎకరాకు రూ.13 లక్షల ఆదాయం పొందుతున్నాడు. 12 ఎకరాల్లో పంట పండిస్తూ భారీగా ఆదాయం పొందుతున్నాడు. 33 ఏళ్ల క్రితం 12 ఎకరాల్లో 1,200 కుంకుడు మొక్కలు నాటాడు పద్మారెడ్డి. అప్పుడు అందరు ఆయనను పిచ్చివాడిలా చూశారు. కానీ ఇప్పుడు అదే కుంకుడు తోట మీద ఆయన లక్షల రూపాయల ఆదాయం ఆర్జించడం చూసి నోరె వెల్లబెడుతున్నారు. పద్మారెడ్డి 1991 లో నీటి వసతి పెద్దగా లేని తన 12 ఎకరాల వ్యవసాయ భూమిలో 1,200 కుంకుడు మొక్కలు నాటించాడు. ఇందుకు ఎకరాకు రూ.5 వేల చొప్పున ఖర్చు చేశాడు. వీటి సాగుకు పెద్దగా నీటి అవసరం లేదు. అందుకే పద్మారెడ్డి ఈ ఆలోచన చేశారు. ఆ చెట్లు పెరిగి పెద్దయి నాలుగేళ్ల తర్వాతి నుంచే దిగుబడి ఇవ్వడం మొదలైంది. ఒక్కసారి నాటిన వీఇని మూడు నాలుగేళ్లు శ్రద్ధగా కాపాడుకున్నాడు. ఆ తర్వాత నుంచి అతను ఊహించని విధంగా ఆదాయం వస్తోంది.కుంకుడు సాగులో పద్మారెడ్డి 33 ఏళ్ల అనుభవం గడించాడు. సాగు విధానం గురించి ఆయన చాలా మందికి సూచనలు చేస్తున్నారు. మొక్కల మధ్య 20చీ20 అడుగుల దూరం ఉండేలా చూసుకోవాలంటున్నాడు. వీటికి డ్రిప్‌తో నీటిని అందిస్తే సరిపోతుంది అంటున్నాడు. అంతేకాక కుంకుడు చెట్ల మధ్య తొలి మూడేళ్లు బొప్పాయి, మునగ, జామ వంటి పంటలు వేసుకుంటే రైతుకు అదనపు ఆదాయం వస్తుంది అంటున్నారు. పంట వేసిన నాలుగో ఏట నుంచి 20?30 కిలోల కాపు ప్రారంభమవుతుందన్నారు. ఐదేళ్ల తర్వాత పూత దశలో నీరు ఇస్తే చాలు. మంచి దిగుబడి వస్తుందని తెలిపారు పద్మారెడ్డి.ఏటా కుంకుడు పంట నవంబర్ ? డిసెంబర్ నెలల మధ్య పూతకు వస్తుంది. ఏప్రిల్‌లో కాయలు కోతకు వస్తాయి. కుంకుడు చెట్టు కాపు సీజన్ పూర్తయ్యాక ఆకు రాల్చి నిద్రావస్థలోకి వెళ్తుంది. ఎండిన మానులా ఉండే చెట్టు మేలో చిగురిస్తుంది. ఒక్కో చెట్టుకు 20?25 కిలోల ఆకులు రాలుతాయి. ఆకులన్నీ చెట్టు మొదట్లోనే కుళ్లి సేంద్రియ ఎరువుగా పోషకాలను అందిస్తాయి. కుంకుడు మొక్కలను ఒక్కసారి నాటితే సుమారు 200 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తాయి. కిలో ఎండు కుంకుడు కాయలు రూ.130 పలుకుతోంది. నాణ్యమైన పొడికి మరింత డిమాండ్ ఉందని పద్మారెడ్డి తెలిపాడు.

# సుంకిశాల ఘటనకు అధికారుల నిర్లక్ష్యమే

నల్గొండ: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహా నగరానికి తాగునీటిని అందించేందుకు మొదలైన సుంకిశాల ప్రాజెక్టు నిత్యం వార్తల్లో నిలుస్తోంది. ఈ ప్రాజెక్టులో ఈ నెలారంభంలో జరిగిన సంఘటనతో పంప్ హౌజ్ మొత్తం నీటితో నిండిపోయింది.ఇన్టేక్ వెల్ రక్షణ గోడ కూలిపోయిన సంఘటనతో పనులు నిలిచిపోయాయి. సాగర్ రిజర్వాయర్ కనిష్ట మట్టానికి నీరు చేరితే కానీ తిరిగి సొరంగం, ఇతర పనులు కొనసాగించలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నెల 2వ తేదీన రక్షణ గోడ కూలిపోయి సుమారు రూ.20కోట్ల నష్టం వాటిల్లింది. ఈ సంఘటనను అటు జలమండలి అధికారులు, ఇటు మేఘా ఇంజనీరింగ్ సంస్థ గోప్యంగా ఉంచాయి.సోషల్ మీడియాలో వచ్చాక కానీ, ఈ సంఘటన ప్రభుత్వం దృష్టికి రాలేదు. దీంతో విపక్ష పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎంలు విరుచుకు పడ్డాయి. గత ప్రభుత్వ హయాంలో హడావిడిగా తమకు అనుకూలమైన కాంట్రాక్టు సంస్థకు అవసరం లేని ప్రాజెక్టును రూ.2,215 కోట్లతో మొదలు పెట్టిందని కాంగ్రెస్ ప్రతివిమర్శలకు దిగింది.

ఈ సంఘటనపై నిజా నిజాల నిగ్గు తేల్చేందుకు నియమించిన కమిటీ తన రిపోర్టును ప్రభుత్వానికి అప్పగించింది.ఈ రిపోర్టును పరిశీలించాక ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. నలుగురిపై వేటు ఈ సంఘటనకు బాధ్యులను చేస్తూ విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని సుంకిశాల ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్ ను ఆ పోస్ట్ నుంచి తప్పిస్తూ బదిలీ వేటు వేసింది. ఈ ప్రాజెక్టుకే చెందిన సీజీఎం కిరణ్ కుమార్, జీఎం మరియ రాజ్, డీజీఎం ప్రశాంతం, మేనేజర్ హరీష్ లను సస్పెండ్ చేసింది.నిర్మాణ పనులు చేస్తున్న సంస్థకు షో కాజ్ నోటీసు కూడా ఇచ్చారు. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారని అధికార వర్గాల ద్వారా తెలసింది.వాస్తవానికి ఇపుడు హైదరాబాద్ కు పుట్టంగండి (ఎ.ఎం.ఆర్.పి) ద్వారా తాగునీరు అందిస్తున్నారు. అయితే, సాగర్ లో 510 అడుగులకు నీటి మట్టం చేరితే పుట్టంగండి నుంచి నీటిని తీసుకోలేక ప్రత్యేక మోటార్ల ద్వారా ఎత్తిపోయాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు అసలు, ఏంఎంఆర్పీ నుంచి కాకుండా ప్రత్యేకంగా తాగునీటి ప్రాజెక్టును చేపట్టాలని నాటి ప్రభుత్వం సుంకిశాలకు శ్రీకారం చుట్టింది.ఇక్కడి నుంచే అయితే, నాగార్జున సాగర్ లో 462 అడుగుల నీటిమట్టం ఉన్నా ఎలాంటి ఇబ్బంది లేకుండా తాగునీరు తీసుకోవచ్చు. ఈ మేరకు రూపుదిద్దుకున్న సుంకిశాల ఇన్టేక్ వెల్ కు మూడు టన్నెళ్ళను ఏర్పాటు చేశారు. రిజర్వాయరు నుంచి నీరు రాకుండా ఈ టన్నెల్లను మట్టితో మూశారు. ఇదే టన్నెళ్లకు సంబంధించి 504 అడుగల వద్ద టన్నెల్ కు గేటు ఏర్పాటు చేశారు. ఈ పనులు చేయడానికి టన్నెల్ లోకి నీరు రాకుండా అడ్డువేసిన మట్టిని తొలగించారు.అయితే, పనులు జరుగుతున్న గత 29, 30, 31 తేదీల్లోనే సాగర్ జలాశయానికి ఎగువ నుంచి వరద విపరీతంగా వచ్చింది. దీంతో సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకుంది. ఇంత నిండుగా నీరున్నా అతి విశ్వాసంతో పనులు చేయడం వల్లే అసలు సమస్య ఏర్పడిందని విచారణ కమిటీ గుర్తించింది. ఒక వేళ మట్టిని తొలగించకుండా, అసలు ఇపుడే గేట్ ఏర్పాటు పనులు చేపట్టకుండా ఉండి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని విచారణ కమిటీ తేల్చింది.వాస్తవానికి జలమండలి అధికారుల కంటే, నిర్మాణ సంస్థకు చెందిన ఇంజనీర్ల అత్యుత్సాహం కొంప ముంచిందంటున్నారు. దీనికి తోడు వాటర్ బోర్డ్ అధికారులు సైతం పనులకు అభ్యంతరం చెప్పకపోవడం కూడా సమస్యగా మారింది. ప్రస్తుతానికి కొందరిపై చర్యలు తీసుకున్నా మరో ఉన్నత స్థాయి విచారణ కూడా చేపట్టనున్నారు.

# 70వ నేషనల్ ఫిల్మ్ అవార్డుల ప్రకటించిన కేంద్రం

న్యూఢిల్లీ: 70వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. 2022 డిసెంబర్ 31 నాటికి సెన్సార్ అయిన సినిమాలకు పురస్కారాలు అందిస్తుంది కేంద్రం. దేశవ్యాప్తంగా మొత్తం 28 భాషలలో విడుదలైన 300కు పైగా సినిమాల నుంచి అందిన నామినేషన్లను 11 మందితో కూడిన జ్యూరీ పరిశీలించి ఈ అవార్డులను ప్రకటించింది. ఉత్తమ తెలుగు చిత్రంగా కార్తికేయ 2, ఉత్తమ తమిళ చిత్రంగా పొన్నియన్ సెల్వన్, ఉత్తమ కన్నడ చిత్రంగా కేజీఎఫ్ 2 చిత్రాలు నిలిచాయి. ఉత్తమ తెలుగు చిత్రం : కార్తికేయ-2 ఉత్తమ కన్నడ చిత్రం : కేజీఎఫ్-2 ఉత్తమ తమిళ చిత్రం : పొన్నియిన్ సెల్వన్ పార్ట్-1 ఉత్తమ మ్యూజికల్ డైరెక్టర్ రహమాన్ (పొన్నియన్ సెల్వన్-1) ఉత్తమ సౌండ్ డిజైన్ పొన్నియన్ సెల్వన్ బెస్ట్ సినిమాటోగ్రఫీ- పొన్నియన్ సెల్వన్ ఉత్తమ సహాయనటి నీనా గుప్తా ఉత్తమ సహాయనటుడు పవన్ రాజ్ మల్హోత్రా ఉత్తమ ఫిల్మ్ క్రిటిక్-దీపక్ దువా (హిందీ) బెస్ట్ కాస్ట్యూమ్ డిజైనర్.. కుచ్ ఎక్స్ ప్రెస్.. గుజరాతీ, నిక్కిజోషి. బెస్ట్ మ్యూజిక్.. బ్రహ్మాస్త్ర.. శివ (హిందీ) ప్రీతమ్ ఉత్తమ సంగీతం నేపథ్యం.. పొన్నియన్ సెల్వన్ 1.. తమిళ్.. మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్. బెస్ట్ రైటర్.. గుల్ మోహర్ : అర్పితా ముఖర్జీ, రాహుల్ వి చిట్టెల బెస్ట్ యాక్షన్ డైరెక్షన్.. అన్బరివు.. కేజీఎఫ్ 2 బెస్ట్ కొరియోగ్రఫీ.. జానీ మాస్టర్, సతీశష్ కృష్ణన్ తిరుచిత్రాంబళం తమిళ్.. బెస్ట్ లిరిక్స్.. ఫౌజా..(హరియాన్వీ), రచయిత.. నౌషద్ సదర్ ఖాన్. బెస్ట్ స్క్రీన్ ప్లే (ఒరిజినల్).. ఆట్టం.. ఆనంద్ ఏకార్షి.ఒకే ఏడాది రెండోసారి ప్రతి ఏడాది కేంద్ర ప్రభుత్వం ఉత్తమ ప్రతిభ కనబరిచిన నటీనటులకు, చిత్రాలకు పురస్కారాలు ప్రకటిస్తుంది. ఆ విషయం ప్రేక్షకులకూ తెలుసు. అది ఆనవాయితీ కూడా! అయితే, ఈ రోజు (ఆగస్టు 16, 2024) అనౌన్స్ చేశారు. మళ్ళీ ఇయర్ ఎండ్ - 2024 ఆఖరులో ఇంకోసారి అనౌన్స్ చేయడానికి రెడీ అవుతున్నారు. ఆల్రెడీ ఈ రోజు అనౌన్స్ చేశారు కదా! మళ్ళీ ఎందుకు అంటే... : ఇవాళ విడుదలైన నేషనల్ అవార్డ్స్ కొంత మంది ప్రేక్షకులకు షాక్ ఇచ్చాయి. ఎందుకు అంటే... ఆ సినిమాలు ఏవీ లాస్ట్ ఇయర్ రిలీజ్ (కొన్ని మినహాయిస్తే) అయినవి కాదు. రెండేళ్ల క్రితం... అంటే 2022లో రిలీజ్ అయ్యాయి. కొన్ని అప్పటికి సెన్సార్ పూర్తి చేసుకున్నవి. సాధారణంగా గత ఏడాది డిసెంబర్ వరకూ సెన్సార్ పూర్తి చేసుకున్న సినిమాలకు ఈ ఏడాది పురస్కారాలు అనౌన్స్ చేస్తారు. మరి, రెండేళ్ల క్రితం వచ్చిన సినిమాలకు ఎందుకు అనౌన్స్ చేశారంటే... కరోనా కారణంగా పురస్కారాలకు మధ్యలో కొంత విరామం వచ్చింది. రెండేళ్లు గ్యాప్ వచ్చింది. అందువల్ల, అవార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ, ఎంపిక, ప్రకటన వంటివి ఆలస్యం అవుతూ వచ్చాయి. ఈ గ్యాప్ కవర్ చేయడం కోసం 2023 డిసెంబర్ 31 నాటికి సెన్సార్ పూర్తి చేసుకున్న సినిమాలకు ఈ ఏడాది ఆఖరులో అవార్డులు

# ఆ ఆరుగురికే అమాత్య యోగం

హైదరాబాద్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న ఆ పార్టీ రాష్ట్ర విభజన తర్వాత అధికారానికి దూరమైంది. మళ్లీ అధికారంలోకి రావడానికి పదేళ్లు పట్టింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో పాలనలోనూ ప్రత్యేకత చూపడానికి ప్రయత్నిస్తోంది. సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి గత కాంగ్రెస్ సంస్కృతికి భిన్నంగా అందరినీ కలుపుకుపోతూ పాలన సాగిస్తున్నారు. సమష్టి నిర్ణయాలతో ప్రజాపాలన సాగిస్తున్నారు. ఇదే సమయంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై దృష్టిపెట్టారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందిస్తున్నారు. ఇక హామీల్లో కీలకమైన రుణమాఫీ కూడా చివరి దశకు వచ్చింది. ఇప్పటికే రూ.1.,50 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేశారు. ఆగస్టు 15న రూ.2 లక్షల వరకు రుణాలు మాఫీ చేయనున్నారు. దాదాపు 9 నెలలుగా సీఎం, 11 మంది మంత్రులతో పాలన సాగిస్తున్న సీఎం మిగిలిన ఖాళీలు భర్తీ చేయడంపైనా దృష్టి పెట్టనున్నారు. తన టీంలోకి కొత్తవారిని తీసుకోబోతున్నారు.తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధమవుతోంది. కొంత కాలంగా మంత్రివర్గ విస్తరణ పైన చర్చలు జరుగుతున్నాయి. తాజాగా పార్టీ అధినాయకత్వం మంత్రివర్గ విస్తరణతో పాటుగా నామినేటెడ్ పదవుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విదేశీ పర్యటనలో ఉన్న రేవంత్ ఢిల్లీలో రెండు రోజుల్లో పార్టీ హైకమాండ్‌తో భేటీ కానున్నారు. ఆ సమయంలోనే నూతన పీసీసీ చీఫ్.. మంత్రివర్గ విస్తరణ..నామినేటెడ్ పదవులను అధికారికంగా ప్రకటించనున్నారు.రేవంత్ మంత్రివర్గంలో మరో ఆరుగురికి అవకాశం ఉంది. అయితే ఒకేసారి ఆరు పదవులు భర్తీ చేసే అవకాశం లేదని తెలుస్తోంది. నలుగురిని మాత్రమే ప్రస్తుతానికి ఎంపిక చేసినట్లు సమాచారం. గ్రేటర్ ఎన్నికలను పరిగణలోకి తీసుకొని కాంగ్రెస్ నాయకత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. మంత్రి పదవుల రేసులో నల్లగొండ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బాలూనాయక్, రంగారెడ్డి జిల్లా నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, మహబూబ్నగర్ నుంచి వాకిటి శ్రీహరి, నిజామాబాద్ నుంచి సుదర్శన్‌రెడ్డి, ఆదిలాబాద్ నుంచి ప్రేమ్‌సాగర్‌రావు, గడ్డం వివేక్, గడ్డం వినోద్ మంత్రి పదవులకు పోటీ పడుతున్నారు. ప్రాంతీయ ?సామాజిక సమీకరణాల్లో భాగంగా సుదర్శన్ రెడ్డి, వాకిటి శ్రీహరి పేర్లు మంత్రి పదవులకు దాదాపు ఖరారైనట్లు సమాచారం మంత్రివర్గ విస్తరణతోపాటు నామినేటెడ్ పదవులనూ భర్తీ చేయనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా ఎస్టీని నియమిస్తే బాలూనాయక్‌కు డిప్యూటీ స్పీకర్‌గా ఎంపిక చేసే అవకాశం ఉంది. బీసీ, ఎస్సీ వర్గాల నుంచి టీపీసీసీ చీఫ్‌గా నియమిస్తే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో పాటు బాలూనాయక్ కూడా మంత్రి పదవి రేసులో ఉంటారు. ఆదిలాబాద్లో వెలమ సామాజిక వర్గం నుంచి ప్రేమ్‌సాగర్‌రావు, మాల సామాజిక వర్గం నుంచి గడ్డం వివేక్, గడ్డం వినోద్ పోటీలో ఉన్నారు. మంత్రివర్గంలో చోటు దక్కని నేతలకు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులు ఇస్తారని తెలుస్తోంది.బీసీ కమిషన్ చైర్మన్ పోస్టును మున్నూరుకాపు సామాజిక వర్గానికి కేటాయించే ఆలోచనలో సీఎం రేవంత్ ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలో కుల గణన చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో బీసీ కమిషన్ చైర్మన్ పోస్టు కీలకంగా మారింది. ఈ పదవికి మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు వి.హన్మంతరావు, గోపిశెట్టి నిరంజన్‌లో ఒకరికి ఇచ్చే చాన్స్ ఉంది. రైతు, విద్యా కమిషన్ చైర్మన్లుగా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి, మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి పేర్లు ఖరారైనట్లు సమాచారం.

# నిందితులను కఠినంగా శిక్షించాలి

## మహిళ డాక్టర్ పై అత్యాచారం, హత్యకు నిరసనగా ర్యాలీ

## మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

మద్దికేర: మహిళా డాక్టర్ పై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించి, మహిళలపై దాడులను అరికట్టాలని డాక్టర్లు, మహిళలు, విద్యార్థులు తెలియచేస్తారు.పశ్చిమ బెంగాల్లోని ఆర్.జి కర్ మెడికల్ కాలేజీలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా జూనియర్ డాక్టర్ మోమిత దేశ్నాథ్ పై అత్యాచారం హత్యకు నిరసనగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ రాగిణి మరియు శ్రీ విద్యా సాయి విద్యాసంస్థల ప్రిన్సిపల్,డైరెక్టర్ వెంకట మాధవ్,సునీత ల ఆధ్వర్యంలో శనివారం రోజున వైద్య ఆరోగ్య సిబ్బంది విద్యార్థులతో నిరసన ర్యాలీ నిర్వహించారు.హత్యకు గురైన దేశ్నాథ్ స్మృతికి న్యాయం చేయాలని, మహిళా డాక్టర్లకు భద్రత కల్పించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, ప్రజలను కాపాడే డాక్టర్లపై దాడులు జరిగితే ప్రజలను ఎవరు కాపాడుతారని, డాక్టర్లపై జరిగే దాడులను వెంటనే ఆపాలని ఆరోగ్య సిబ్బంది,శ్రీ విద్యా సాయి సంస్థల విద్యార్థిని విద్యార్థులు మద్దికర మండలంలోని వీధివీధిన గళం విప్పారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా,ఆరోగ్య పర్యవేక్షకులు సూర్యనారాయణ, కృష్ణమ్మ,జూనియర్ అసిస్టెంట్ సురేంద్ర, ఆరోగ్య కార్యకర్తలు,హెల్త్ ప్రొవైడర్లు,ఆశా కార్యకర్తలు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దంత వైద్యుల నిరసన ర్యాలీ

సికింద్రాబాద్: కలకత్తాలో జూనియర్ వైద్యురాలి పై జరిగిన హత్యాచారాన్ని నిరసిస్తూ సికింద్రాబాద్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులు నిరసన ర్యాలీ చేపట్టారు. పరేడ్ మైదానం నుండి క్లాక్ టవర్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టి బాధిత వైద్యురాలికి సత్వర న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. వెంటనే కేసులు సిబిఐ కి అప్పగించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్యుల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నూతన చట్టాలను అమల్లోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు. వైద్యుల విషయం లో ప్రభుత్వాలు ఆలోచించి నూతన చట్టాలు తీసుకువచ్చి వైద్యుల భద్రతను మెరుగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డెంటిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు అభేద్ అలీ,సెక్రటరీ సుభాష్, పవన్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీలో 1:3 నిష్పత్తిలో ఫైనల్ సెలక్షన్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి నిర్వహించిన ఆన్‌లైన్ పరీక్షల ప్రిలిమినరీ ఆన్సర్ ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. కీ పై అభ్యంతరాల స్వీకరణకు గడువు ఆగస్టు 20వ తేదీగా నిర్ణయించింది. జులై 18న ప్రారంభమై డీఎస్సీ ఆన్‌లైన్ పరీక్షలు ఆగస్టు 5 తేదీతో ముగిశాయి. డీఎస్సీకి మొత్తం 2,79,957 మంది దరఖాస్తులు చేసుకోగా.. వారిలో 2,45,263 మంది అంటే 87.61 శాతం మంది పరీక్షలకు హాజరయ్యారు. దాదాపు 34,694 మంది పరీక్షలకు దూరంగా ఉన్నారు. అత్యధికంగా సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టులకు 92.10 శాతం హాజరు నమోదైంది. అభ్యంతరాల స్వీకరణ అనంతరం ఫైనల్ ఆన్సర్ కీ తయారు చేసి, ఫలితాలను వెల్లడించేందుకు విద్యాశాఖ కార్యచరణ రూపొందించింది. ఈ మేరకు ఉపాధ్యాయ నియామక ప్రక్రియను సెప్టెంబర్ ఆఖరి వారం నుంచి మొదలు పెట్టాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఆగస్టు నెలాఖరుకు తుది ఆన్సర్ కీ విడుదల చేసేందుకు కసరత్తులు చేస్తుంది. జిల్లాల వారీగా పోస్టులు, డీఎస్సీ పరీక్ష రాసిన వారి వివరాలను క్రోడీకరిస్తున్నారు. రోస్టర్ విధానం, వివిధ కేటగిరీ పోస్టుల విభజనపై అధికారులు దృష్టి సారించారు. ఈసారి డీఎస్సీ పరీక్ష ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించినందున ఫలితాలను తేలికగా వెల్లడించే వీలుందని అధికారులు చెబుతున్నారు. ఫైనల్ కీ విడుదలైన రోజే లేదంటే ఆ మరుసటి రోజు ఫలితాలను వెల్లడించే అవకాశం ఉంది. అనంతరం వారం రోజుల్లో సీనియారిటీ జాబితాను రూపొందించి మెరిట్ జాబితా వెల్లడిస్తారు. రోస్టర్ విధానం, జిల్లాల వారీగా పోస్టులకు సంబంధించిన డేటా, ఇతర అంశాలన్నీ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరేట్ పరిధిలోనే చేపట్టాలని అధికారులు భావిస్తున్నారు. ప్రతీ జిల్లాలోనూ టీచర్ పోస్టుకు ముగ్గురు చొప్పున మెరిట్ పద్ధతిన ఎంపిక చేసి, ఆ జాబితాను మాత్రమే జిల్లా కేంద్రాలకు పంపాలని నిర్ణయించారు. జిల్లా ఎంపిక కమిటీ ఈ ముగ్గురిలో ఒకరిని ఎంపిక చేస్తుంది. వ్యక్తిగత వివరాల విచారణ నివేదికలను తెప్పించేందుకు అన్ని జిల్లాల పోలీసు అధికారులకు కేంద్ర కార్యాలయం నుంచే జాబితాలను పంపించేలా కార్యచరణ రూపిందిస్తున్నారు. ఈ ప్రక్రియను సెప్టెంబర్ మూడోవారంలో ముగించి, జిల్లా కేంద్రాల్లో నియామక ప్రక్రియను నాలుగోవారం నుంచి మొదలుపెట్టాలని భావిస్తున్నారు. వేళ ఇదంతా అనుకున్నట్లు జరగకపోతే అక్టోబర్ మొదటి వారంలో నియామక ప్రక్రియ ఉండవచ్చని విశ్వాస వర్గాలు తెలిపాయి. మొత్తం చూస్తే అక్టోబర్ చివరి నాటికి నియామక ఉత్తర్వులను అభ్యర్థులకు అందించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. కొత్తగా భర్తీ చేసే ఉద్యోగాలన్నింటికీ షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణను అమలు చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అవసరమైతే ఆర్డినెన్స్ కూడా తెస్తామన్నారు. అయితే, డీఎస్సీ నోటిఫికేషన్‌ను వర్గీకర ణపై తీర్పు రాక ముందే ఇచ్చారు గనుక ఈ నియామకాలకు వర్గీకరణ అమలు చేస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి సమాధానం రాలేదు. ఒకవేళ ప్రభుత్వం వర్గీకరణ అంశంపై స్పందిస్తే ఉపాధ్యాయ నియామకాలు మరింత ఆలస్యం అయ్యే ఛాన్స్ ఉంది.

# వీసీలకు విజిలెన్స్ చెక్...

హైదరాబాద్: కాకతీయ వర్సిటీ వీసీలను విజిలెన్స్ వెంటాడుతోంది. 2013లో కాకతీయ యూనివర్సిటీలో కొంతమంది ఉద్యోగులను ప్రభుత్వ అనుమతి లేకుండానే రెగ్యులర్ చేశారన్న ఆరోపణల మేరకు ఫిర్యాదులు అందగా.. వరంగల్ విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు మాజీ వీసీ వెంకటరత్నంకు నోటీసులు ఇచ్చారు. వచ్చే నెల 16వ తేదీన ఉదయం 11 గంటలకు విచారణ నిమిత్తం తమ ఎదుట హాజరు కావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు. అంతేగాకుండా ఆయనపై అందిన ఫిర్యాదుకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని, దాంతో పాటు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులు, ఇతర డాక్యుమెంట్స్ తో విచారణకు హాజరు కావాల్సిందిగా.. నోటీసుల్లో ఆదేశించారు. కాగా వెంకటరత్నం వీసీగా పని చేసిన సమయంలో దాదాపు 37 మంది మినిమం టైమ్ స్కేల్ ఎంప్లాయిస్ ను ప్రభుత్వ అనుమతి లేకుండా, నిబంధలనకు విరుద్ధంగా రెగ్యులరైజ్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై గతంలోనే వివాదం మొదలైంది. పలుమార్లు ఈసీ మీటింగ్ ల్లోనూ చర్చ జరిగింది. 2019 లో ఆ నియామకాలు చెల్లవంటూ ఈసీ తీర్మానం చేయగా.. వాళ్లంతా కోర్టుకు వెళ్లినట్లు తెలిసింది.

కొద్దిరోజుల కిందట మాజీ వీసీ రమేష్ పై..

ఈ ఏడాది మే 18న కాకతీయ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ పై విజిలెన్స్ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేషం విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డీజీకి ఆదేశాలు జారీ చేశారు. కేయూ వీసీగా నియామకం అయినప్పటి నుంచి ప్రొఫెసర్ తాటికొండ రమేష్ చేసిన అక్రమాలపై ఇప్పటికే అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటీ టీచర్స్(అకుట్) పలుమార్లు ఫిర్యాదు చేయగా, స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఎంక్వైరీ చేపట్టేందుకు విజిలెన్స్ కు ఆర్డర్స్ ఇచ్చింది. వీసీగా పోస్టింగ్ కు ప్రొఫెసర్ గా పదేళ్ల అనుభవం అవసరం అయినప్పటికీ తనకున్న పరిచయాలతో వైస్ ఛాన్స్ లర్ గా ప్రొఫెసర్ రమేష్ అక్రమంగా పోస్టింగ్ తెచ్చుకున్నారనే ఆరోపణలు అప్పట్లోనే వెల్లువెత్తాయి. దీంతో కొంతమంది కోర్టుకు వెళ్లగా.. ఆ కేసు ఇంకా నడుస్తోంది. అంతేగాకుండా వీసీ రమేశ్ రూల్స్ కు విరుద్ధంగా సీనియర్ ప్రొఫెసర్ ప్రమోషన్ పొందారనే ఆరోపణలున్నాయి. అంతేగాకుండా ఎలాంటి అనుమతులు లేకుండానే 16 మందిని అనుబంధ అధ్యాపకులుగా నియమించడంపైనా వివాదం ఏర్పడింది. దాంతో పాటు యూనివర్సిటీ పరిధిలోని ఫార్మసీ కాలేజీలకు వీసీ రమేష్ అడ్డగోలుగా పర్మిషన్లు ఇచ్చారని, యూనివర్సిటీకి సంబంధించిన పనుల విషయంలో కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపుల విషయంలోనూ అధికారులకు కక్కుర్తి పడినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా పీహెచ్‌డి సీట్లను అనర్హులకు కట్టబెట్టి అక్రమంగా సంపాదించారనే ఆరోపణలతో పాటు వర్సిటీ భూములు ఆక్రమించిన వారికి సపోర్ట్ చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతోనే వీసీ రమేష్ పదవీకాలం ముగిసే సమయంలోనే ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. కాకతీయ యూనివర్సిటీ ప్రస్తుత రిజిస్ట్రార్ ప్రొ. మల్లారెడ్డి అసోసియేట్ ప్రొఫెసర్ గా నియామకంపై విచారణ జరపాల్సిందిగా ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి నుంచి కేయూ ఇన్ఛార్జ్ వీసీకి ఉత్తర్వులు జారీ అయ్యాయి. అసిస్టెంట్ ప్రొఫెసర్ గా సరైన అనుభవం లేకున్నా.. అప్పటి అధికారులు నిబంధనలకు విరుద్ధంగా మల్లారెడ్డికి అసోసియేట్ ప్రొఫెసర్ గా నియమించారంటూ హనుమకొండకు చెందిన కేవీన్ రెడ్డి అనే వ్యక్తి దాదాపు 15 రోజుల కిందట చీఫ్ సెక్రటరీతో పాటు ఉన్నత విద్యాశాఖ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఫిర్యాదుపై విచారణ జరిపి వెంటనే నివేదిక పంపాల్సిందిగా ప్రస్తుత ఇన్ఛార్జ్ వీసీకి ఉత్తర్వులు (నెం.1457/ఐఇ/ం2/2024) జారీ చేశారు. ఇలా వర్సిటీ ఉన్నతాధికారులపై వరుసగా విచారణలు జరుగుతుండటంతో కేయూలో గందరగోళ వాతావరణం కనిపిస్తోంది.

# విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు చేయాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ.**

జయశంకర్ భూపాలపల్లి: అన్ని పాఠశాలల విద్యార్థులకు, వసతి గృహల్లోని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. శు క్రవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య, పంచాయతి రాజ్, మున్సిపల్, సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు. పరీక్షలు నిర్వహణలో వ్యాధులు ప్రబలిన విద్యార్థులు వివరాల నివేదికలు అందచేయాలని ఆదేశించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య పరీక్షలు పెంచాలని సూచించారు. వ్యాధులు ప్రబలే కాలమని వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని ఆదేశించారు. అన్ని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలను తనిఖీ చేయాలని, వైద్య పరీక్షల ధరల పట్టిక ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని సర్క్యులర్ జారీ చేయాలని వైద్యాధికారిని ఆదేశించారు. నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ వైద్య సేవలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. మలేరియా, డెంగీ జ్వరాలు ప్రబలిన. ప్రాంతాల్లో ఇంటి సమీపంలో ని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, వ్యాధులు. ప్రబల కుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. మలేరియా, డెంగీ కిట్లు అందుబాటులో ఉంచాలని, ఎలీసా పరీక్షలు నిర్వహించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమ శిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మురుగు నీరు, నీటి నిల్వ ప్రాంతాల్లో దోమలు వ్యాప్తి జరుగకుండా ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. కుక్కల వృద్ధి నియంత్రణకు కు.ని శస్త్ర చికిత్సా కేంద్రాన్ని వినియోగంలోకి తేవాలని, ఏర్పాటులో ఎందుకు జాప్యం జరుగుతోందని మున్సిపల్. కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోనో కార్పస్ మొక్కలు తొలగిస్తున్న సందర్భంగా వాటి స్థానంలో పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే మొక్కలు నాటాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అటవీ అధికారి సునీత, అదనపు కలెక్టర్ వేముకటేశ్వర్లు, డిపిఓ నారాయణ రావు, వైద్యాధికారి డా మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ రావు, బిసి సంక్షేమ అధికారి శైలజ, ఎస్సి అభివృద్ధి అదికారి సునీత, డిఆర్డీఓ నరేష్, జడ్పి సీఈవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో ప్రయాణీకులకు బంపరాఫర్

హైదరాబాద్ మెట్రో కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోంది. నగరంలో పెరుగుతున్న ఆక్యుపెన్సీకి తగినట్లుగా మరింతగా సౌకర్యాల కల్పన పైన ఫోకస్ చేస్తోంది. ప్రయాణీకుల సంఖ్యతో పాటుగా ఆదాయ వనరులను పెంచుకొనే మార్గాలను అన్వేషిస్తోంది. ఇందు కోసం బెంగళూరు మెట్రో అనుసరిస్తున్న విధానాలను అమలు చేయాలని భావిస్తోంది. త్వరలోనే ఈ మేరకు హైదరాబాద్ మెట్రో ప్రయాణీకుల కోసం కొత్త నిర్ణయాలను ప్రకటించనుంది. హైదరాబాద్ మెట్రో ప్రయాణీకులకు సదుపాయాలు పెంచుతూనే ఆదాయం పెంపు కోసం కసరత్త చేస్తోంది. అందులో భాగంగా నగరంలోని ప్రధాన పాయింట్ల నుంచి నేరుగా మెట్రో స్టేషన్ల వద్దకే బస్సు సర్వీసు ను అందుబాటులోకి తీసుకురావాలని ఆలోచన చేస్తోంది. ఈ మేరకు అధికారులు కసరత్తు చేస్తోంది. ఈ విధానం కారణంగా మెట్రో ప్రయాణీకులకు మరింత వెసులుబాటు కలుగుతుందని అంచనా వేస్తున్నారు. బెంగళూరులో మెట్రో ఫీడర్ బస్సు సర్వీసు పాయింట్లను కొనసాగిస్తున్నారు.

మెట్రలో రోజు వారి ప్రయాణీకుల సంఖ్య...ప్రధానంగా ఏ కేటగిరీకి చెందిన వారు ప్రయాణం చేస్తున్నారనేది మెట్రో లెక్కలు సిద్ధం చేసింది. వీరి కోసం బస్సు సర్వీసు పాయింట్లను పెంచటం ద్వారా మరింతగా



ప్రయాణీకుల సంఖ్య పెరుగుతుందని భావిస్తోంది. బెంగళూరులో ఈ తరహాలో ఫీడర్ బస్సు సర్వీసు ప్రారంభానికి ముందు తరువాత వచ్చిన మార్పుల పైన హైదరాబాద్ మెట్రో అధ్యయనం చేసింది. దాదాపు 50 శాతం మేర ప్రయాణీకుల సంఖ్య పెరిగినట్లు గుర్తించిరి. దీంతో మెట్రోకు ఆదాయం సైతం పెరిగింది. ఈ తరహా విధానమే హైదరాబాద్ లో అమలు దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. త్వరలోనే అధికారికంగా నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

# వరంగల్ ను విడగొట్టద్దు...

వరంగల్: ఉద్యమాలకు కేరాఫ్ గా ఉన్న వరంగల్లో మరో ఉద్యమం మొదలవుతుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జిల్లాల పునర్విభజన జరిగింది. అయితే వరంగల్ నగరాన్ని రెండు జిల్లాలుగా విభజించారు. నగరాన్ని ఏకం చేయాలనే ఉద్యమం మొదలైంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2016 అక్టోబర్ 11వ తేదీన అప్పటి ప్రభుత్వం వరంగల్ జిల్లాను ఐదు జిల్లాలుగా విభజించింది. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, మహబూబాబాద్, భూపాల్ పల్లి జనగామ జిల్లాలుగా పునర్విభజన జరిగింది. వరంగల్ నగరంతో పాటు కరీంనగర్, వరంగల్ సరిహద్దు ప్రాంతాలను కలుపుకొని వరంగల్ అర్బన్ జిల్లాగా ఏర్పాటు అయింది. వరంగల్ కార్పొరేషన్ పరిధితో పాటు చుట్టుపక్కల గ్రామాలు వరంగల్ అర్బన్ జిల్లా పరిధిలో కొనసాగాయి. 2021వ సంవత్సరంలో మరోసారి జిల్లాల చేర్పులు మార్పులు చేసి వరంగల్ అర్బన్ ను హన్మకొండగా, వరంగల్ రూరల్ ను వరంగల్ జిల్లాగా మార్చారు. కాకతీయుల రాజధాని వరంగల్ అనగానే త్రినగరి గుర్తుకొస్తుంది. హనుమకొండ, వరంగల్, కాజీపేటలను కలుపుకొని వరంగల్ ను త్రినగరిగా పిలుస్తారు. చారిత్రక కట్టడాలు, అనేక ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలతో పాటు జిల్లా, ప్రాంతీయ కార్యాలయాలకు వరంగల్ నగరం నిలయం. 2016 అక్టోబర్ 11వ తేదీన జిల్లాల పునర్వ్యవస్థీక రణలో భాగంగా వరంగల్ నగరాన్ని వరంగల్ అర్బన్ జిల్లాగా మార్చారు. దీంతో వరంగల్ నగర అస్తిత్వానికి వచ్చిన ప్రమాదం ఏమీ లేదు సిటీ అంతా ఓకే పరిధిలో ఉండడంతో అందరూ హ్యాపీగా ఫీలయ్యారు. జిల్లాల మార్పులు చేర్పు?ల్లో భాగంగా 2021 ఆగస్టు 21న వరంగల్ అర్బన్ జిల్లాను హన్మకొండ జిల్లాగా మార్చడం జరిగింది. పేరు మార్పుతో వచ్చిన సమస్యే లేదు. కానీ వరంగల్ నగరం మొత్తం వరంగల్ అర్బన్ జిల్లా పరిధిలో ఉండేది. అర్బన్ పేరు మార్పుతో పాటు నగరాన్ని రెండు ముక్కలుగా చేసి హనుమకొండ జిల్లాగా.. వరంగల్ రూరల్ ను వరంగల్ జిల్లాగా మార్చారు. ఏకశిల నగరాన్ని రెండు ముక్కలు చేసి హనుమకొండ, వరంగల్ జిల్లాలుగా చేసింది అప్పటి ప్రభుత్వం. దీంతో వరంగల్ అస్తిత్వానికి దెబ్బ పడింది. శ్రీనగరిగా ఉన్న వరంగల్ నగరాన్ని రెండు ముక్కలు చేయడంతో నగరవాసులతో పాటు మేధావులు విద్యావంతులు తీవ్రంగా వ్యతిరేకించారు కానీ ఫలితం లేదు. హనుమకొండ, కాజీపేట ప్రాంతంతో హనుమకొండ జిల్లాగా... వరంగల్ ప్రాంతం, హనుమకొండలోని కొత్త ప్రాంతాన్ని వరంగల్ జిల్లాగా ప్రకటించారు. దీంతో గ్రేటర్ వరంగల్ పరిధితో పాటు చారిత్రక ఏకశిల నగరం రెండు ముక్కలు ముక్కలైంది. చారిత్రక నగరానికి వచ్చే అధితులు, పర్యాటకులు ఇటు పోతే హనుమకొండ జిల్లా, అటుపోతే వరంగల్ జిల్లా ఏంటని ఆశ్చర్యానికి గురవుతున్నారు. వరంగల్ మహా నగరం అస్తిత్వం కోల్పోతుండడంతో వరంగల్ నగరం ఒకే జిల్లాగా ఉండాలనే పోరాటం మొదలైంది. మహానగరం ఏకీకరణ, పునర్నిర్మాణ కమిటీ పేరుతో ఉద్యమాన్ని ప్రారంభించారు. నగర పరిధిలోని మేధావులు విద్యావంతులు మాజీ ప్రజాప్రతినిధులు కలిసి ఉద్యమాన్ని మొదలుపెట్టారు. ఈ ఉద్యమ కమిటీ లక్ష్యం త్రినగరిగా, ఏకశిల నగరంగా పేరున్న వరంగల్ నగరాన్ని ఒకే జిల్లా పరిధిలోకి తేవాలని వీరి పోరాటం. నగర పరిధిలోని మేధావులు, విద్యావంతులు, వ్యాపారులు, విద్యార్థులు, నగర పౌరులను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేయాలని మహానగర ఏకీకరణ కమిటీ ముందుకు వెళు ంది. నగరం ఒకే జిల్లాలో ఉండడం వల్ల విద్యాపరంగా వ్యాపార పరంగా అభివృద్ధి చెందడంతో పాటు హైదరాబాద్ తర్వాత పెద్ద నగరంగా వెలుగొందుతుందని కమిటీ సభ్యులు చెప్పారు ఏకీకరణ కోసం నగరంలో ఉన్న ప్రతి పౌరుని విద్యావంతుని మేధావుని మద్దతు తీసుకుంటున్నామని ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్తామని కమిటీ భాద్యులు సంపత్ రెడ్డి, యాదవరెడ్డి, పెద్ది వెంకట్ నారాయణ చెప్పారు.

# అంతా గ్యాస్.. ఉత్త ముచ్చటే..!

- మూలకు పడ్డ బయో గ్యాస్ విద్యుత్ ప్లాంట్..
- మోటార్ లను వాడింది లేదు.. మిషనరీ లో సాంకేతిక లోపం..
- రాజన్న సొమ్ము రూ.31 లక్ష,60,000 రూపాయలు పేడ పాలు..

వేములవాడ :రోజు రోజుకు విద్యుత్ బిల్లులు పెరిగిపోవడంతో.. విద్యుత్ బిల్లులు భారం తగ్గించుకోవడానికి రాజన్న దేవాలయం వారు గత ఏడాది ఆగస్ట్ నెలలో సుమారుగా రూ.31 లక్ష 60 వేల రూపాయలతో తిప్పాపూర్ లోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో రాజన్న గోశాలలో బయోగ్యాస్ విద్యుత్ ప్లాంట్ ను గత బిఆర్ఎస్ మాజీమంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటి రామారావు, వేములవాడ మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు, మాజీ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్ తో కలిసి అట్టహాసంగా ప్రారంభించారు. అప్పటినుండి నేటి వరకు బయో గ్యాస్ విద్యుత్ ఉ త్పత్తి ప్లాంట్ ను వినియోగంలోకి తీసుకురాక పోవడంతో దేవాలయ అధికారులు, పాలకుల పనితీరు, మాటలు అంత గ్యాస్ ఉత్త ముచ్చటే..! అని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు.

**మూలకు పడ్డ బయో గ్యాస్ విద్యుత్ ప్లాంట్..**

రాజన్నకు కోడె ముక్కులు చెల్లించు కోవడం ఆనవాయితీ అలా స్వామివారికి సమర్పించిన కోడెలు, ఆవులు దేవాలయం వారు వాటి సంరక్షిస్తున్నారు, వాటి పోషణ కొరకు రైతులు వ్యవసాయానికి సహాయంగా ఉండేందుకు ఉచితంగా వితరణ చేస్తారు. చాలావరకు గోశాలలో ఉన్న కోడెలు, ఆవులు పేడతో బయో గ్యాస్ ఆధారిత విద్యుత్తు ఉత్పత్తి ప్లాంటును ఏడాది క్రితం వేములవాడ పురపాలక సంఘం ఈ బయోగ్యాస్ ప్లాంట్‌ను అభివృద్ధి చేసింది,ఇంజనీరింగ్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నిర్వహణ బాధ్యత అంతా దేవాలయ ఇంజనీరింగ్ అధికారులు చూసుకుంటున్నారు. రాజన్న గోశాలలోని కోడెల ద్వారా వచ్చే 25 నుండి 30 టన్నుల పేడ వ్యర్థాలను ప్రాసెస్ చేయడం ద్వారా ప్రతిరోజు 25 కిలో వాట్స్ నుండి 32 కిలో వాట్స్ ఉత్పత్తి చేసేలా రూపొందించబడిన ఈ ప్లాంట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తిని చేసుకోవచ్చు అలా ఉత్పత్తి అయిన విద్యుత్తును ప్రభుత్వ ఆసుపత్రికి, గోశాలలోని ఫ్యాన్లు లైట్లు యంత్రాలకు 10 గంటల వరకు వినియోగించుకోవచ్చు.

**మిషనరీలో సాంకేతిక లోపం..**

రాజన్న దేవాలయం అధికారులు బయోగ్యాస్ ప్లాంట్ ను వినియోగించకుండా, యంత్రాలను పట్టించుకోకుండా మూలకు పడ్డ సామాగ్రి ఇప్పటివరకు బయోగ్యాస్ ద్వారా విద్యుత్ ఉత్పత్తిని చేసింది లేదు. ఓ బల్బు వెలిగింది లేదు.. ఫ్యాను తిరిగింది లేదు.. లక్షలు వెచ్చించి ఏర్పాటుచేసిన బయో గ్యాస్ విద్యుత్ ప్లాంట్ ను గాలికి, దుమ్ము కు వదిలేశారు. దేవాలయ అధికారులు బయోగ్యాస్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ లోని యంత్రాలలో సాంకేతిక సమస్యలు ఉన్నాయని, డీలర్లకు తెలియజేశాం త్వరలోనే వినియోగంలోకి తెస్తామనడం హాస్యాస్పదంగా ఉందని భక్తులు పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. రాజన్న సొమ్మును నిరుపయోగంగా వదిలేయడంపై భక్తులు పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పోషణ ఆరోగ్య జాతర పై సమీక్ష..

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్: మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలో త్వరలో నిర్వహించనున్న పోషణ ఆరోగ్య జాతర పై సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో యునిసెఫ్ ప్రతినిధులతో కలిసి నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ, ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో పోషణ ఆరోగ్య జాతర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్యారోగ్య శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, మెప్మా ఐకెపి శాఖలు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజలు తీసుకోవాల్సిన పోషకాహారం, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళాజాత, నాటిక వంటి కార్యక్రమాలతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, యునిసెఫ్ అధికారులు డాక్టర్ క్యాతీ తివారి, బి.వి.సుబ్బారెడ్డి, అడిషనల్ డిఆర్‌డిఓ సునిత, డిఎంహెచ్.ఓ సుజాత, మెడికల్ ఆఫీసర్ సౌమ్య, పంచాయతీ రాజ్ ఏఓ ఫరీదుద్దీన్, ఎంపీడీవో, ఎంపీఓ, సిడిపిఓలు, పోషణ్ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

**మానకొండూరులో పాఠశాల పరిశీలన:**

పోషణ ఆరోగ్య జాతర నిర్వహణకు గాను మానకొండూరులోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఇదే పాఠశాల ఆవరణలో ఉన్న అంగ న్వాడీ కేంద్ర సొంత భవనాన్ని కూడా పరిశీలించారు. ఆరోగ్య పోషణ జాతర నిర్వహణకు ఉన్న సౌకర్యాలను గురించి స్థానిక అధికారు లను అడిగి తెలుసుకున్నారు. పోషణ జాతరకు అవసర మైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, మానకొండూర్ తహసిల్దార్ రాజేశ్వరి ఉన్నారు.

# రిటరైన ఉద్యోగులకు 150 కోట్లా....?

వరంగల్: రాష్ట్రంలో రిటైరయిన ఉద్యోగులు ఇంకా ప్రభుత్వ పదవులలోనే కొనసాగుతున్నారు. వారిపై రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ150 కోట్లు ఖర్చుపెడుతోంది. దాదాపు వీళ్లు పదేళ్లుగా రిటైరయిన పదవులనే పట్టుకుని వేళ్లాడుతున్నారు. వీళ్ల అలవెన్సుల మీద ఇప్పటి దాకా ఈ పదేళ్లలో రూ.18 వేల కోట్లకు పైగా ఖర్చుచేశారని తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర సర్కార్ పై మండిపడుతున్నాయి. ఈ సందర్భంగా ఉస్మానియా జాయింట్ యాక్షన్ కమిటీ తరపున శ్రీకాంత్ యాదవ్ ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించారు. రేవంత్ రెడ్డి మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రిటైరయిన ఉద్యోగులను తొలగించి నిరుద్యోగ యువకులతో ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. వీళ్ల వలన గత పదేళ్లుగా ప్రమోషన్లు లేక చాలా మంది ఉద్యోగులు బాధపడుతున్నారని గుర్తుచేశారు. ఇటు ఉద్యోగులు, అటు నిరుద్యోగులు రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ఆందోళనగా ఉన్నారని.. ఇప్పటికైనా అటువంటి వారిని గుర్తించి వారిని తొలగిస్తే నిరుద్యోగులకు మేలు చేసినవారవుతారని అన్నారు. పైగా రిటైరయిన ధీమాతో లంచాలకు మరిగి అక్రమంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని అన్నారు. ఎప్పటినుంచో పదవులలో కొనసాగడం వలన వీళ్లకు ప్రభుత్వ ఆదాయానికి ఎలా గండి కొట్టవచ్చో అక్రమ లొసుగుల ద్వారా సంపాదించుకుంటున్నారని.. ఇటువంటి వారిని ఉపేక్షించరాదని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ వచ్చి ఎనిమిది నెలలు కావొస్తున్నా..రిటైర్డ్ ఉద్యోగుల తొలగింపు పై దృష్టి పెట్టకపోవడం శోచనీయం అన్నారు. ఇప్పటికీ రిటైరయిన కొందరు ఉద్యోగులు కొందరు మంత్రులు, ఎమ్మెల్యేల సహకారంతో కొనసాగుతునే ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వం కూడా ఈ రిటైరయిన ఉద్యోగుల తొలగింపు విషయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోకపోవడంతో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గతంలో విద్యార్థి సంఘాల తరపున ప్రభుత్వం పై తెచ్చిన ఒత్తిడితో ఇప్పటిదాకా వెయ్యి కి పైగా రిటైర్డ్ ఉద్యోగులను గుర్తించారు. కానీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

# ధోనీ కోసం సీఎస్కే పట్టు.. ఐపీఎల్ రూల్ మారనుందా..?



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ ఎలా ఉండనుంది? అనే ప్రశ్న ఇప్పుడు అందరి మెదళ్లలో తిరుగుతోంది. ఫ్రాంచైజీలకు ఎంతమంది ఆటగాళ్లను అట్టిపెట్టుకోవడానికి అనుమతిస్తారు? మహేంద్ర సింగ్ ధోనీ ఆడుతాడా? అని అభిమానులు ఉత్కంఠతో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్ యాజమాన్యం పాత రిటెన్షన్ విధానాన్ని తీసుకురావాలనే ఆలోచనతో ఉన్నట్టు సమాచారం.

అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి ఐపీఎల్ ఆడుతున్న క్రికెటర్లను ఐదేండ్ల పాటు రీటైన్ చేసుకొనే నియమాన్ని మళ్లీ తెరపైకి రానుందని విశ్వసనీయ వర్గాలు చెప్తున్నాయి. అదే జరిగితే.. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఎంఎస్ ధోనీ మరో సీజన్ ఆడేందుకు ఏ అభ్యంతరం ఉండదు. భారత మాజీ సారథి అయిన ధోనీ 2021లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అప్పటి నుంచి పూర్తిగా ఐపీఎల్‌కే అంకితమయ్యాడు. ఐపీఎల్ పాత నిబంధన ప్రకారం ధోనీని 2026 వరకూ అట్టిపెట్టుకునే వీలుంది. అందుకని సీఎస్కే ఈ రూల్‌ను మళ్లీ తేవాలని బీసీసీఐ, ఐపీఎల్ యాజమాన్యాన్ని కోరుతోంది. దాంతో, బీసీసీఐ కూడా అందుకు సిద్ధంగానే ఉన్నట్టు వినికిడి.

వారసుడిని ప్రకటించి..

ఐపీఎల్‌లో కింగ్ మేకర్‌గా పేరొందిన ధోనీ 16వ సీజన్‌లో సీఎస్కేను మరోసారి చాంపియన్‌గా నిలిపాడు. అందరూ ఊహించినట్టే 17వ సీజన్‌కు ముందు తాల పగ్గాలు వదిలేశాడు. తన వారసుడిగా రుతురాజ్ గైక్వాడ్ ను ప్రకటించి వికెట్ కీపర్‌గా కొనసాగాడు. అయితే.. అతడు మరో సీజన్ ఆడడంపై సందేహాలు ఉన్నాయి. 41 ఏండ్ల వయసులోనూ ఫిట్‌గా ఉన్న ధోనీ 18వ సీజన్‌లో కొత్త అవతారంలో చెన్నైకి అండగా నిలిచే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# భారత్ చేరుకున్న వినేశ్ ఫోగాట్.. భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్న రెజ్లర్

భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్ పారిస్ నుంచి భారత్ చేరుకున్నారు. ఇవాళ ఉదయం ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యారు.

ఈ సందర్భంగా రెజ్లర్‌కు ఘన స్వాగతం లభించింది.

పారిస్ ఒలింపిక్స్ క్రీడల్లో వినేశ్‌పై అనర్హత వేటు పడిన విషయం తెలిసిందే. 50 కేజీల విభాగంలో 100 గ్రాములు అధిక బరువు ఉ ఒదన్న కారణంగా ఫైనల్‌కు కొన్ని క్షణాల ముందు రెజ్లర్‌పై అనర్హత వేటు పడింది. దీంతో యావత్తు భారత దేశం తీవ్ర నిరాశ చెందింది. ఇక తన 'అనర్హత వేటు'పై కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్(కాస్)ను వినేశ్ ఆశ్రయించగా.. అక్కడా నిరాశే ఎదురైంది. ఈనెల 16న తీర్పు వెలువరించాల్సి ఉన్నా 14వ తేదీ రాత్రి ఉన్నఫళంగా ఆమె పిటిషన్‌ను కొట్టేస్తున్నట్టు ప్రకటించడం భారత క్రీడాభిమానులను నివ్వెరపోయేలా చేసింది. కారణాలేమీ చెప్పకుండానే 'సింగిల్ లైన్ ఆర్డర్'తో కాస్ వెలువరించిన ప్రకటన అనంతరం ఆమెకు పలువురు క్రీడాకారులు మద్దతుగా నిలిచారు. ఈ పరిణామాల అనంతరం వినేశ్ తొలిసారి భారత్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు మద్దతుగా పెద్ద ఎత్తున అభిమానులు ఎయిర్‌పోర్ట్ వద్దకు వెళ్లారు. వారిని చూసిన వినేశ్ ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. కన్నీళ్లు పెట్టుకున్నారు . దీంతో ఆమెను రెజ్లర్లు సాక్షిమలిక్, బజరంగ్ పునియా తదితరులు ఓదార్చారు.

ఒక తండ్రి కల.. కూతురి పోరాటం

'అనర్హత వేటు' తర్వాత ఇప్పటివరకూ ఆ విషయమై ఎలాంటి ప్రకటనా చేయని వినేశ్ ఫోగాట్ శుక్రవారం సోషల్ మీడియా వేదికగా సుదీర్ఘ లేఖతో స్పందించింది. లేఖలో తన తల్లిదండ్రుల కష్టం, మనుగడ కోసం ఆమె సాగించిన పోరాటం, గత రెండేండ్లుగా మ్యాట్ లోపల, ఆవల ఎదుర్కున్న సవాళ్లు, ఒలింపిక్స్ ఫైనల్ మ్యాచ్‌కు ముందు ఆమె పడ్డ తపన గురించి రాసుకొచ్చింది. "ఒక చిన్న గ్రామంలో పసి వయసులో ఉన్నప్పుడు నాకు ఈ ఒలింపిక్స్, మ్యాట్ గురించి ఏమీ తెలియదు. సాధారణ అమ్మాయి కలలుగనే మాదిరిగానే నాకూ పొడవైన జడ పెంచుకోవాలని, స్నేహితులతో కాలక్షేపం చేస్తూ ఫోన్‌తో ఆడుకోవాలని మాత్రమే ఉండేది. మా నాన్న ఒక సాధారణ బస్ డ్రైవర్. ఆయనెప్పుడూ తన కూతురు ఉన్నత స్థితిలో ఉండాలని కోరుకునేవారు.

'నువ్వు పైన విమానంలో వెళ్తుంటే నేను కింద బస్‌లో వెళ్తా' అని నాతో చెబుతుండేవారు. ఆయనకున్న ముగ్గురి సంతానంలో నేనే చిన్నదాన్ని అవడం వల్ల నా మీద ఎక్కువ ప్రేమ చూపించేవారు. ఆయన కలను చూసి అప్పట్లో నేను నవ్వుకునేదాన్ని. మా నాన్న మా నుంచి వెళ్లిపోయినా ఆయన చెప్పిన మాటలు నా మదిలో



నిలిచిపోయాయి. నా తల్లి తన జీవితంలో ఎన్నో కష్టాలు అనుభవించింది. తన పిల్లలు బాగా బతకాలని అందుకోసం ఆమె చేయగలిగినంత చేసింది. కానీ మా నాన్న చనిపోయిన కొన్నిరోజులకే తానూ తనువు చాలించింది. మా నాన్న కల నా మదిలో నాటుకుపోగా మా అమ్మా పోరాటం నాకు స్ఫూర్తినిచ్చింది. జీవన మనుగడ కోసం చేసిన పోరాటంలో చిన్ననాటి నా కల (పొడువు జడ, మొబైల్ ఫోన్) చెదిరిపోయాయి. కానీ నేనెప్పుడూ మా అమ్మ చూపిన బాటలోనే నడిచాను. గడిచిన ఏడాదిన్నర, రెండేండ్లుగా మ్యాట్ లోపల, బయట నా జీవితం ఊహించని మలుపులను తీసుకుంది. నా చుట్టూ నిజాయితీగా నాకు మద్దతు పలికినవాళ్లు నా కష్టకాలంలో అండగా నిలిచారు. వాళ్ల నమ్మకంతోనే నేను సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోగలుగుతున్నాను.

డాక్టర్ దిన్షా పర్దివాలా నాకు దేవుడు పంపిన వైద్యుడు. ఆయన నాకు మూడుసార్లు ఆపరేషన్ చేశారు. ఆయన వల్లే నేను త్వరగా కోలుకుని మ్యాట్‌పైకి రాగలిగాను. అలాగే నా కోచ్ వొల్లర్ అకోస్ నాకు ఎల్లవేళలా మద్దతుగా నిలిచారు. రెజ్లర్ల పోరాటం జరుగుతున్నప్పుడు 2023 మే 28న జరిగిన ఆందోళనలో భారత జాతీయ జెండా కిందపడి నలిగిపోవడాన్ని నేను జీర్ణించుకోలేకపోయాను. ఒలింపిక్స్‌లో మువ్వన్నెల పతాక కీర్తిని రెపరెపలాడించాలని అప్పుడే భావించాను. ఇక ఆగస్టు 7న జరిగినదాని (ఫైనల్ పోరుకు ముందు) గురించి నేను ఎంత చెప్పాలనుకున్నా మాటలు రావడం లేదు. ఆ రాత్రి నేను బరువు తగ్గేందుకు తీవ్రంగా కృషి చేశాను. ఎక్కడా వెనక్కి తగ్గలేదు. కానీ తుదిపోరుకు సమయం తక్కువగా ఉండటం వల్ల నేను కాలంతో పరిగెత్తలేకపోయాను. ఇది పునరావృతం కాకూడదని కోరుకుంటున్నా. నేను 2032 ఒలింపిక్స్ దాకా కొనసాగాలని కోరుకున్నా. కానీ నేను భవిష్యత్‌ను అంచనా వేయలేను. నాకు తెలిసిన, నేను నమ్మిన విషయం ఏమిటంటే నేను నమ్మిన దాని కోసం నిత్యం పోరాడుతూనే ఉంటాను' అని లేఖలో వివరించింది.

# డైమండ్ లీగ్‌లో నీరజ్ చోప్రా.. మళ్లీ సర్జరీ వాయిదా..!



ఒలింపిక్స్‌లో వరుసగా రెండోసారి పతక గర్జన చేసిన నీరజ్ చోప్రా బ్రేక్ తీసుకోవడం లేదు. విశ్వ క్రీడల్లో పతకంతో మెరిసిన అతడు మరో టోర్నీకి సిద్ధమవుతున్నాడు.

పారిస్ జావెలిన్ త్రో పోటీల్లో రజతం కొల్లగొట్టిన నీరజ్ సర్జరీ వార్తలను తోసిపుచ్చాడు. త్వరలో జరుగబోయే లసాన్నే డైమండ్ లీగ్ లో ఆడడంపై నెలకొన్న ఉత్కంఠకు తెరదించాడు.

ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లో శిక్షణ పొందుతున్నఅతడు ఈ టోర్నీలో పాల్గొంటున్నట్టు వెల్లడించాడు. 'లసాన్నే డైమండ్ లీగ్ బరిలో నిలవాలని నిర్ణయం తీసుకున్నా. ఆగస్టు 22 నుంచి టోర్నీ ఆరంభం కానుంది. అదృష్టవశాత్తూ పారిస్ ఒలింపిక్స్ సాఫీగా సాగాయి.

ఇక నా గాయంతో ఇప్పుడు పెద్దగా ఇబ్బందేమీ లేదు. అందుకని ఈ సీజన్‌లో డైమండ్ లీగ్‌లో పోటీ పడాలని అనుకున్నా. అనంతరం గాయానికి ట్రీట్మెంట్‌పై వైద్యుల సలహా తీసుకుంటా. సెప్టెంబర్ ముగిశాక భారత్ వస్తాను. అప్పుడే గజ్జల్లో గాయం గురించి డాక్టర్‌ను సంప్రదిస్తాను' అని నీరజ్ చోప్రా తెలిపాడు.

అథ్లెటిక్స్‌లో తొలి స్వర్ణం

టోక్యో ఒలింపిక్స్‌లో చరిత్ర సృష్టించిన నీరజ్ అథ్లెటిక్స్‌లో భారత్‌కు తొలి స్వర్ణం అందించాడు. మూడేండ్ల తర్వాత అదే ఉత్సాహంతో పారిస్ విశ్వ క్రీడల్లోనూ వెండి వెలుగులు విరజిమ్మాడు. క్వాలిఫయింగ్ రౌండ్‌లో నీరజ్ అంచనాలను అందుకున్నాడు. 89.34 మీటర్లతో అందరిని వెనక్కి నెట్టి ఫైనల్‌కు దూసుకెళ్లాడు. పసిడి పోరులో అతడు శక్తినంత కూడదీసుకొని ఈటెను 89. 45మీటర్ల దూరం విసిరాడు. అర్షద్ నదీమ్(పాక్) 92.97 మీటర్లతో అగ్రస్థానంలో నిలవగా.. రెండో స్థానం దక్కించుకొని వరుసగా రెండో పతకంతో దేశం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు.

# ఈ భూమ్మీద మనల్ని ఆపుతున్నది ఏదీ?

నూట నలభై కోట్లకుపైగా జనాభా కలిగిన భారత్ ఒలింపిక్స్‌లో రెండంకెల పతకాలు గెలవలేకపోవడం ఆశ్చర్యకరమే. విశ్వ క్రీడల్లో మన క్రీడాకారులు ఎంత ప్రయత్నించినా ప్రపంచంతో పోటీ పడలేకపోతున్నారు. తాజాగా పారిస్ ఒలింపిక్స్‌లోనూ ఆరు పతకాలతో భారత్ 71వ స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో టెక్ దిగ్గజం ఆనంద్ మహీంద్ర ఆసక్తికర పోస్ట్ పెట్టారు. భారత దేశ ఒలింపిక్ ర్యాంక్ పడిపోవడంతో బాధేస్తోందని అన్నారు.

ఒలింపిక్స్‌లో పతకాలు గెలవకుండా ఈ భూమ్మీద మనల్ని ఆపుతున్నది ఏదీ? అని మహీంద్ర ప్రశ్నించారు. 'పారిస్ ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారుల విజయం పట్ల గర్వపడుతున్నా. అదే సమయంలో ఓవరాల్ ర్యాంకింగ్స్‌లో మన దేశ ర్యాంక్ చూసి నాకు ఎంతో బాధగా ఉంది. సామర్థ్యం మేరకు ఎలా ఆడాలి? దేశ జనాభా గౌరవాన్ని కాపాడే పతకాలు గెలవాలి? అని ఇలా ప్రతి ఒక్కరికి ఒక థియరీ ఉంటుంది. కానీ, ఈ విషయంలో నాకు ఆలోచన తట్టడం లేదు. చాలా అయోమయంలో ఉన్నాను.


ఎందుకంటే ప్రభుత్వం చాలా డబ్బులు ఖర్చు చేసింది. విజేతలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా ప్రోత్సాహకాలు ఇచ్చాయి. అంతేకాదు ప్రభుత్వ, ప్రైవేట్ పరంగా క్రీడారంగంలో వసతులు, సౌకర్యాలు ఎంతో మెరుగయ్యాయి. ఓజిక్యూ, జిందాల్ వంటి ప్రైవేట్ కంపెనీల క్రీడాకారులు అద్భుతంగా రాణించారు. స్కూళ్లు కూడా ఆటలపై దృష్టి పెడుతున్నాయి. క్రీడల పట్ల దేశపు ఆలోచన కూడా మారింది. అథ్లెట్ల



విషయంలో చాలా ఆసక్తి చూపిస్తోంది. అంతేకాదు వాళ్ల విజయాన్ని గొప్పగా సెలబ్రేట్ చేసుకుంటున్నాం. ఇంత జరుగతున్నా.. ఒలింపిక్స్‌లో పతకాలు రాకుండా ఈ భూమ్మీద మనల్ని అడ్డుకుంటున్నది ఏంటీ?' అని మహీంద్ర తన సుదీర్ఘ పోస్టును ప్రశ్నతో ముగించారు.

టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ ఏడు పతకాలు సాధించింది. ఆ విశ్వ క్రీడల్లో ఇండియా 48వ ర్యాంక్‌తో సరిపెట్టుకుంది. పారిస్‌లో కనీసం పది పతకాలు గెలవాలనుకున్న భారత అథ్లెట్ల కల చెదిరింది. ఏకంగా నలుగురు క్వార్టర్స్‌లోనే వెనుదిరిగి పతకం చేజార్చుకున్నారు. ఇక రెజ్లింగ్‌లో పతకం తెస్తుందనుకున్న వినేశ్ ఫొగాట్ అనూహ్యంగా నిష్క్రమించింది. వంద గ్రాముల అదనపు బరువుతో ఆమె మెడల్ ఆశలు గల్లంతయ్యాయి.

# పంజాబ్ కింగ్స్‌ను అమ్మేస్తున్నారా?.. హై కోర్టులో ప్రీతి జింతా అప్పీల్



ఐపీఎల్ ఫ్రాంచైజీ పంజాబ్ కింగ్స్ లో ముసలం మొదలైంది. 18వ సీజన్‌కు ముందు ఆ ఫ్రాంచైజీలో అంతర్గత కలహాలు తారా స్థాయికి చేరాయి.

దాంతో, పంజాబ్ సహ యజమానుల్లో ఒకరైన బాలీవుడ్ నటి ప్రీతి జింతా హై కోర్టును ఆశ్రయించింది. పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీలో తన వాటాను అమ్మేందుకు సిద్ధపడిన ఓ ప్రమోటర్‌ను అడ్డుకోవాలని ప్రీతి కోర్టును అభ్యర్థించింది. దాంతో, అసలు ఏమి జరిగిందబ్బా? అంటూ ఈ విషయంపై అభిమానులు ఆసక్తి చూపిస్తున్నారు. కేపీహెచ్ డ్రీమ్ క్రికెట్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ పంజాబ్ కింగ్స్‌ను ప్రమోట్ చేస్తుంది. ఈ కంపెనీలో ప్రీతి జింతాతో కలిపి నలుగురికి వాటాలు ఉన్నాయి. ఇందులో ప్రీతికి 25 శాతం షేర్లు ఉండగా.. మోహిత్ బర్మన్ అనే ప్రమోటర్‌కు అత్యధికంగా 48 శాతం షేర్లు ఉన్నాయి. బర్మన్ ఈ మధ్య తన వాటాను విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నాడు. దాంతో, అతడిని అడ్డుకోవాలని ప్రీతి ఛండీగఢ్ హై కోర్టులో అప్పీల్ చేసింది. అయితే.. అంతర్జాతీయ ఒప్పందాల్లోని ఆర్టికల్ 19 ప్రకారం ఒక గ్రూప్‌లోని వ్యక్తి తన షేర్లను అమ్మడానికి ముందు సదరు గ్రూప్ సభ్యులకు తెలియజేయాలి. ఒకవేళ గ్రూప్‌లోని వాళ్లు మా వల్ల కాదని చేతులెత్తేస్తే.. అప్పుడు ఇతరులకు అమ్ముకునే వెసులుబాటు ఉంది. అంతేకాదు వాటాల విక్రయానికి నిర్ణీత కాల పరిమితి ఉంటుంది. ఇదే విషయాన్ని ప్రీతి కోర్టు ఫిర్యాదులో పేర్కొంది.

అయితే.. బర్మన్ మాట్లాడుతూ తానేమీ వాటాల అమ్మకానికి సిద్ధపడడం లేదని తెలిపాడు. కేపీహెచ్ డ్రీమ్ క్రికెట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ప్రీతి(27 శాతం), బర్మన్(48 శాతం), నెస్ వాడియా(23 శాతం) అత్యధిక షేర్లు కలిగి ఉన్నారు. మిగిలిన ఆరు శాతం షేర్లు కరన్ పాల్ అనే వ్యక్తి పేరిట ఉన్నాయి.

# 'మాకు చాన్స్ ఇవ్వండి'.. యూఏఈకి పోటీగా జింబాబ్వే

ఈ ఏడాది మహిళల టీ20 వరల్డ్ కప్ నిర్వహణ పెద్ద తలనొప్పిగా మారింది. మెగా టోర్నీకి మరో రెండు నెలలే ఉన్నప్పటికీ వేదక ఎక్కడ? అనేది మాత్రం ఫిక్స్ కాలేదు. మహిళల ప్రపంచ కప్ ఆతిథ్యానికి బీసీసీఐ సిద్ధంగా లేకపోవడంతో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (%×జజ%) దిక్కుతోచని స్థితిలో పడింది.

చివరకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌నే నమ్ముకున్న ఐసీసీకి గుడ్‌న్యూస్. వరల్డ్ కప్ పోటీలను నిర్వహించేందుకు జింబాబ్వే క్రికెట్ బోర్డు ఆసక్తి చూపిస్తోంది. తటస్థ వేదికగా టీ20 వరల్డ్ కప్ జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆ దేశ బోర్డు వెల్లడించింది. ఐసీసీ అనుమతిస్తే.. హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో కొన్ని మ్యాచ్‌లు ఆడించేందుకు తయారుగా ఉ న్నామని జింబాబ్వే తెలిపింది. ఆందోళనల కారణంగా..

షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ నెలలో టీ20వ వరల్డ్ కప్ జరగాలి. అయితే.. ఆతిథ్య హక్కులు దక్కించుకున్న బంగ్లాదేశ్ లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఆందోళనలు చెలరేగిన విషయం తెలిసిందే. హింసాత్మక దాడులతో అట్టుడ్డుకుతున్న బంగ్లాలో పరిస్థితులు ఇంకా చక్కబడలేదు.

# వెర్రెయెన్నె, మర్క్‌రమ్ హాఫ్ సెంచరీ.. విండీస్‌ను ఊరిస్తున్న టార్గెట్..?

వెస్టిండీస్, దక్షిణాఫ్రికాల మధ్య జరుగుతున్న రెండో టెస్టు ఆసక్తిగా మారుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టును హడలెత్తించిన సఫారీలు.. రెండో ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేయలేకపోయారు. కైల్ వెర్రెయెన్నె(59), ఎడెన్ మర్క్‌రమ్(51)లు అర్ధ శతకాలతో రాణించినా మిగతావాళ్లు విఫలమయ్యారు. జైడన్ సీల్స్(6/61) ఆరు వికెట్లతో చెలరేగడంతో దక్షిణాఫ్రికా 246 పరుగులకే ఆలౌటయ్యింది. ఇంకా రెండు రోజుల ఆట ఉండడంతో విండీస్ జట్టు విజయంపై ధీమాతో ఉంది.

సొంతగడ్డపై జరుగుతున్న రెండో టెస్టులో వెస్టిండీస్ (%ఔవర్ ×అంఱవం%) విజయం దిశగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో 144కే కుప్పకూలిన కరీబియన్ జట్టు 262 రన్స్ కొడితే సిరీస్‌లో ముందంజ వేస్తుంది. రెండో ఇన్నింగ్స్‌ను ధాటిగా మొదలెట్టిన దక్షిణాఫ్రికా తొలి వికెట్‌కు 79 రన్స్ చేసింది. ఎడెన్ మర్క్‌రమ్(51), కైల్ వెర్రెయెన్నె(59)లు హాఫ్ సెంచరీలతో చెలరేగినా మిగతావాళ్ల నుంచి సహకారం అందలేదు. దాంతో, వర్షం అంతరాయానికి ముందు 225/5తో పటిష్ఠ స్థితిలో ఉన్న దక్షిణాఫ్రికా ఆ తర్వాత తడబడింది.



తొలి ఇన్నింగ్స్‌లో షమర్ జోసెఫ్ విజృంభిస్తే.. రెండో ఇన్నింగ్స్‌లో జైడెన్ సీల్స్(6/61)తన తాడాఖా చూపించాడు. కీలక వికెట్లు తీసి విండీస్‌ను పోటీలోకి తెచ్చాడు. నంద్రె బర్గర్()ను రిటర్న్ క్యాచ్‌తో వెనక్కి పంపిన సీల్స్ ఆరో వికెట్ ఖాతాలో వేసుకున్నాడు.

హోల్డర్ అర్ధ శతకంతో..

తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా బౌలర్ల ధాటికి విండీస్ బ్యాటర్లు నిలువలేకపోయారు. ఒక దశలో 100లోపే చాప చుట్టేస్తందనుకున్న విండీస్‌ను

ఆల్‌రౌండర్ జేసన్ హోల్డర్(54 నాటౌట్) ఆదుకున్నాడు. అతడు అర్ధ శతకంతో రాణించగా కేసీ కార్టీ(26) పర్వాలేదనిపించాడు. ఆఖర్లో షమర్ జోసెఫ్(25) మెరుపులతో విండీస్ ఆ మాత్రం స్కోర్ చేయగలిగింది. సఫారీ పేసర్లు మల్డర్(4/32), నంద్రె బర్గర్(3/49)లు అద్భుతంగా బౌలింగ్ చేయడంతో వెస్టిండీస్ 144 పరుగులకే ఆలౌటయ్యింది. ఇరుజట్ల మధ్య తొలి టెస్టు డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే. దాంతో, ఈమ్యాచ్‌లో గెలిచిన టీమ్ సిరీస్‌లో ఆధిక్యంలోకి వెళ్లనుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**